# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ






తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక: 540 (కంప్లిమెంటరీ కాపీ) పేజీలు :12 శనివారం01 మార్చి 2025

DIGITAL EDITION




## చికెన్, గుడ్డు ఆరోగ్యానికి మేలు

ప్రజా గొంతుక డెస్క్ పౌల్ట్రీ రైతులకు మక్కలు, విద్యుత్ ను సబ్సిడీపై అందించింది తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆరేనని మాజీమంత్రి, ఎంఎల్ఏ తన్నీరు హరీశ్‌రావు అన్నారు.పౌల్ట్రీ రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు చికెన్‌పై అపోహాలు వచ్చిన సమయంలో కెసిఆర్‌తో పాటు అప్పటి మంత్రులు ప్రజాప్రతినిధులంతా చికెన్, గుడ్డును తిని ప్రజలకు ఎంతో నమ్మకాన్ని కల్పించామని అన్నారు. కానీ ఈ ప్రభుత్వం ప్రస్తుతం సోషల్ మీడియాలో జరుగుతున్న దృష్ప్రచారాలను తిప్పికొట్టడం లేదని, దీంతో ప్రౌల్టీ రైతులు తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కుంటున్నారని అన్నారు. ప్రజలు సోషల్ మీడియాలో సృష్టించే అపోహలను నమ్మవదన్నారు.చికెన్‌ను బాగా ఉడకపెట్టి తింటే ఎలాంటి వైరస్ సోకదని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్లూహెచ్ఓ)నే పేర్కొందన్నారు. 70 డిగ్రీల వరకు ఉడకపెడితే ఎలాంటి వైరస్ బతికి ఉండదన్నారు. అతి తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రోటీన్ ఇచ్చేది చికెన్, కోడిగుడ్డు మాత్రమేనని అన్నారు. కొంతమంది సోషల్ మీడియాలో సృష్టించిన తప్పుడు ప్రచారాల వల్ల మాంసం ధరలు కొండకెక్కాయ్యాయని అన్నారు. రైస్, రోటీ కంటే చికెన్, గుడ్డు ఆరోగ్యానికి మేలు అన్నారు.

## శాంతి ఒప్పందం చేసుకో..

ప్రజా గొంతుక డెస్క్ రష్యాతో శాంతి ఒప్పందం కుదుర్చుకోవాని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన ప్రతిపాదనను ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ తిరస్కరించారు.ప్రెసిడెంట్ ట్రంప్ కార్యాలయం అయిన ఓవల్ ఆఫీస్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలోనే ఇరువురు దేశాధినేతలు వాగ్వివాదానికి దిగారు. జెలెన్‌స్కీ వెంటనే రష్యాతో శాంతి ఒప్పందం కుదుర్చుకోవాలని ట్రంప్ గట్టిగా చెప్పారు. లేకపోతే తాము ఈ శాంతి చర్చల నుంచి వైదొలగుతామని స్పష్టం చేశారు. ఇప్పటికే ఉక్రెయిన్ అతిపెద్ద సమస్యల వలయంలో ఉందని, దీని నుంచి గట్టెక్కడం అసాధ్యమని అన్నారు. లక్షలాది మంది ఉక్రెయిన్ ప్రజల జీవితాలతో మీరు చెలగాటమాడుతున్నారు. మీ వల్ల మూడు ప్రపంచ యుద్ధం వచ్చేలా ఉంది. మీ దగ్గర ఎలాంటి కార్డ్స్ లేవు. జూదం ఆడటం ఆపేయండి అని ట్రంప్ తీవ్ర హెచ్చరికలు చేశారు.



## మార్చి 5 నుంచి ఇంటర్ పరీక్షలు

ప్రజా గొంతుక డెస్క్తెలంగాణలో ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభం కాబోతున్నాయి. మార్చి 5 నుంచి ఇంటర్ పరీక్షలు జరుగనున్నాయి. ఈనేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా మార్చి 5వ తేది నుంచి జరగనున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల ఏర్పాట్లను ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి సమీక్షించారు.ఈ సమీక్షలో ఇంటర్మీడియట్ బోర్డ్ సెక్రటరీ శ్రీ. కృష్ణ ఆదిత్య, జిల్లాల కలెక్టర్ లు, డిజిపి తెలంగాణ, సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ లు. జిల్లా ఇంటర్మీడియట్ పరీక్షా నిర్వహణ కమిటీలు వీడియోకాన్ఫరెన్స్ లో పాల్గొన్నారుఇంటర్ పరీక్షలపై జరిపిన సమీక్షలో సీఎస్ అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. విద్యార్థులను పూర్తిగా తనిఖీ చేసిన తరువాత మాత్రమే పరీక్షా కేంద్రంలోనికి అనుమతించాలని, పరీక్షలు సజావుగా జరిపేందుకు అన్ని ప్రభుత్వ శాఖలు సమిష్టిగా సమన్వయంతో పనిచేయాలని సీఎస్ ఆదేశించారు





## ఏపీ ప్రభుత్వానికి రేవంత్ రెడ్డి సవాల్

ప్రజా గొంతుక డెస్క్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. బీజేపీ, ఎన్డీఏ పాలిత రాష్ట్రాల్లో బీసీ ఉపకులాల జాబితాలో ముస్లిం మైనార్టీలు ఉన్నాయని, ఏపీలో ఎన్ డి ఏ ప్రభుత్వమే అధికారంలో ఉంది కదా?అక్కడ బీసీ మైనార్టీలకు ఇస్తున్న రిజర్వేషన్లు రద్దు చేసే దమ్ము కేంద్రానికి ఉందా కిషన్ రెడ్డి? భావోద్వేగాలను రెచ్చగొట్టి, రాజకీయ ప్రయోజనాలు పొందాలని చూస్తున్నారా? ఏపీలో ఎస్సీ వర్గీకరణ ఎందుకు చేయడం లేదు? మాదిగలకు ద్రోహం చేయడం లేదా?' అని సీఎం రేవంత్ ప్రశ్నించారు.ఇక కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి బెదిరింపులకు భయపడమని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## టన్నెల్‌లో చిక్కుకున్న 8 మంది మృతి

ప్రజా గొంతుక డెస్క్ టన్నెల్?లో చిక్కుకున్న ఎనిమిది మంది మృతి చెందారు. ఐదుగురి మృతదేహాలను రెస్క్యూ టీమ్ గుర్తించింది. డెడ్ బాడీలను మార్క్ చేసింది రెస్క్యూ టీమ్. 3 మీటర్ల మట్టిలోపల మృతదేహాలు లభ్యమైనట్లుగా తెలుస్తోంది. మృతుల్లో ఆరుగురు కార్మికులు. ఇద్దరు ఇంజనీర్లు ఉన్నారు. ఆక్వా ఐతో పాటు సిస్టమ్ తో ఐదుగురి మృతదేహాలను రెస్క్యూ టీమ్ గుర్తించింది.మట్టిలో కూరుకుపోయిన మృతదేహాలను టన్నెల్ నుంచి బయటకు తీసుకువచ్చేందుకు ప్రయత్నాలు చేస్తోంది. మరో ముగ్గురి మృతదేహాలను కనుగొనేందుకు టీమ్ గాలిస్తోంది. మృతదేహాలను గుర్తించడంలో ఐఐటీ మద్రాస్ కు చెందిన నిపుణుల బృందం కీ రోల్ పోషించింది.




## మార్చి 15 నుంచి ఒంటిపూట బడులు!

ప్రజా గొంతుక డెస్క్ ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో మార్చి 15 నుంచి ఒంటిపూట బడులు నిర్వహించాలని పాఠశాల విద్యాశాఖ నిర్ణయించింది. ఇందుకు సంబంధించిన ప్రణాళికను సైతం అధికారులు సిద్ధం చేశారు.గత వారం రోజుల నుంచి రాష్ట్రంలోని చాలా ప్రాంతాల్లో పగటి పూట ఉష్ణోగ్రతలు 35 డిగ్రీలకుపైగా నమోదు అవుతున్నాయి. దీంతో మార్చి మొదటి వారం నుంచే ఒంటిపూట బడుల నిర్వహణకు అనుమతి ఇవ్వాలని విద్యార్థుల తల్లిదండ్రులు, టీచర్లు కోరుతున్నారు. మరి దీనిపై విద్యాశాఖ నుంచి ఎలాంటి రెస్పాండ్ వస్తుందో చూడాల్సి ఉంది.



## టైం వస్తుంది అందరి సంగతి చెప్తాం

ప్రజా గొంతుక డెస్క్ సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం బీఆర్ఎస్ కార్యకర్తలపై రాజకీయ కక్ష సాధింపులకు పాల్పడుతుందని...పింక్ బుక్‌లో అందరిచిట్టారాసుకుంటామని..మాకు కూడా టైం వస్తుందని..అప్పుడు అందరి సంగతి చెప్తామని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత హెచ్చరించారు. నాగర్ కర్నూల్ జిల్లా సింగోటంలో కవిత మీడియాతో మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి జూపల్లి కృష్ణారావుపై ఫైర్ అయ్యారు.ముఖ్యమంత్రి సొంత జిల్లా నుంచి చెబుతున్నానని.. ఖచ్చితంగా పింక్ బుక్ మెయింటేన్ చేస్తామని..బీఆర్ఎస్ కార్యకర్తలను వేధించే ఎంత పెద్ద నాయకులైనా, అధికారులనైనా ఎవరిని వదిలిపెట్టబోమని స్పష్టం చేశారు. మంత్రి జూపల్లి కృష్ణారావు బీఆర్ఎస్ కార్యకర్తలను తీవ్రంగా వేధిస్తున్నారని..చిన్న విమర్శ చేసినా, ప్రశ్నించినా అక్రమ కేసులు పెట్టిస్తున్నారన్నారు. శ్రీధర్ రెడ్డి అనే కార్యకర్తను దారుణంగా చంపేసినప్పటికీ పోలీసులు కేసు దర్యాప్తును ముమ్మరం చేయడం లేదని, కాంగ్రెస్ నాయకులు హంతకులకు కొమ్ముకాస్తున్నారని ఆరోపించారు.



## జగన్ కు విజయమ్మ బిగ్ షాక్

ప్రజా గొంతుక డెస్క్ సరస్వతి పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ వాటాల బదలాయింపులో షర్మిలను అనవసరంగా లాగుతున్నారని వైఎస్ విజయమ్మ ఆగ్రహం వ్యక్తం చేశారు. సరస్వతి పవర్ లో వాటాలన్ని తన పేరిట బదిలీ అయ్యాయని చెప్పారు.ఇందులో జగన్ కు కానీ, భారతీరెడ్డికి కానీ వాటాల్లేవని చెప్పారు. ఇద్దరూ కలిసి ట్రైబ్యునల్ను తప్పుదోవ పట్టిస్తున్నారని జాతీయ కంపెనీ లా ట్రైబ్యునల్ హైదరాబాద్ బెంచ్కు వైఎస్ విజయమ్మ తెలిపారు. సరస్వతీ లిమిటెడ్ తో కానీ, గిఫ్ట్ డీడ్ తో కానీ రష్మిలకు సంబంధం లేదని తేల్చి చెప్పారు. జగన్కు, షర్మిలకు ఉన్న ఆస్తి వివాదాలను ఇక్కడ తీసుకురావడం ట్రైబ్యునల్ను తప్పుదోవ పట్టించడానికేనన్నారు.





## చదువుకు ప్రోత్సాహం అందించిన...
## ఎన్ సి ఎం ఫౌండేషన్

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్: హాలియా: ఫిబ్రవరి:28

నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా మున్సిపాలిటీ పరిధిలో గల నాలుగో వార్డ్ కి చెందిన కేసాని రమణయొక్క కుమార్తె అయిన కేసాని ప్రసన్న బీటెక్ ఫైనల్ ఇయర్ చదువుతుంది.కావున తన ప్రాజెక్టుకు లాప్టాప్ లేక ఇబ్బంది పడుతున్నదని తెలుసుకున్న ఫౌండేషన్ సభ్యులు లాప్టాప్ ఇవ్వవలసిందిగా యన్ సి ఎం ఫౌండేషన్ చైర్మన్ నల్గొండ ఆంజనేయులు దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. స్పందించిన చైర్మన్ ఫౌండేషన్ తరపున తనకు కావాల్సిన లాప్టాప్ ఫౌండేషన్ సభ్యుల ద్వారా అందజేయడం జరిగింది..ఇట్టి కార్యక్రమంలో యన్ సి ఎం ఫౌండేషన్ సభ్యులు పాల్గొనడం జరిగింది..

## 11వ వేజ్ బోర్డు రిటైర్మెంట్ కార్మికులకు పెరిగిన పెన్షన్ ను వెంటనే చెల్లించాలి
## సింగరేణి సి ఎండి కి విశ్రాంత కార్మిక సంఘం బహిరంగలేక.




ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా కేంద్రంలో సింగరేణి విశ్రాంత కార్మిక సంఘం సమావేశమై 11వ వేజ్ బోర్డు కాల పరిమితులో రిటైర్మెంట్ అయిన కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని సింగరేణి సి అండ్ ఎండి బలరాం నాయక్ కి మంచిర్యాల జిల్లా సింగరేణి విశ్రాంత కార్మిక సంఘం బహిరంగ లేక రాసినారు 1.7.2021 నుండి 31.5. 2023 వరకు 11వ వేజ్ బోర్డు కాల పరిమితులో రిటైర్డ్ అయిన విశ్రాంత కార్మికులకు పెన్షన్ లను సవరించి అమలు చేయాలని అదేవిధంగా పదకొండవ వేజ్ బోర్డ్ లో రిటైర్డ్ అయిన విశ్రాంత కార్మికులకు 44 నెలల పెరిగిన పెన్షన్ ఏరియర్స్ పెన్షన్ పేమెంట్ ఆర్డర్ కాపీలను ను వెంటనే చెల్లించాలని రిటైర్మెంట్ కార్మికులకు రివైజ్డ్ పెన్షన్ పేమెంట్ ఆర్డర్ కాపీలను వెంటనే ఇవ్వాలని వితంతువు పెన్షన్లను సింగరేణిలో మారుపేరులను వెంటనే సరి చేయాలని సిపిఎంఆర్ ఎస్ మెడికల్ కార్డుకు సంబంధించిన భార్యాభర్తలకు అధికారులకు మాదిరిగానే 25 లక్షల వరకు వైద్యం అందించాలని కోరుతున్నాము. స్వంత గృహాలు లేని విశ్రాంత కార్మికులకు 200 గజాల స్థలాన్ని కేటాయించాలని అర్హులైన విశ్రాంత కార్మికులకు తెల్ల రేషన్ కార్డులను ఇవ్వాలని,జూలై 2021 నుండి సకాలంలో పెరిగిన పెన్షన్ అమలు చేయకపోవడం వలన దాదాపు 3000 పైచిలుకు మంది విశ్రాంత కార్మికులు 11వ వేస్ బోర్డు కాలములో పెరిగిన జీతానికి అనుగుణంగా పెన్షన్ పెరగక పోవడం వలన విశ్రాంత కార్మిక కుటుంబాలు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులకు గురి అవుతున్నారని వెంటనే పెన్షన్ అమలు పరచాలని విశ్రాంత కార్మికులకు రావలసిన 44 నెలల పెరిగిన పెన్షన్ ఏరియర్స్ ను వెంటనే చెల్లించాలని 11వ వేజ్ బోర్డులో దిగిపోయిన ఒక్కొక్క కార్మికునికి ప్రతినెల 3 వేల నుండి 6000 పై చిలుకు వరకు పెన్షన్ పెరగడమే కాకుండా 44 నెలల ఏరియర్స్ లక్ష పైచిలుకు కార్మికులకు చెల్లించినట్లయితే లక్ష పై చిలుకు నుండి రెండు లక్షలపై చిలుకు వరకు ఏరియర్స్ వచ్చే అవకాశం ఉందని తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురి అవుతున్న విశ్రాంత కుటుంబాలకు ఈ సమస్య పరిష్కరించినట్లయితే ఎంతో ఉపయోగపడుతుందని 11వ వేతన ఒప్పందంలో బేసిక్ పై పెరిగిన పెన్షన్ ను అమలుపరిచే విధంగా తమరు వెంటనే సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వగలరని కోరుతున్న బహిరంగ లేఖలో పేర్కొన్నారు ఈ కార్యక్రమములో అధ్యక్షులు గజెల్లి వెంకటయ్య ఉపాధ్యక్షులు బూర్ల జ్ఞాని, కార్యదర్శి అడిచర్ల రాజేశం, ఆర్గనైజింగ్ కార్యదర్శి కాటం లక్ష్మణ్, నాయకులు కార్యవర్గ సభ్యులు బి లక్ష్మీనారాయణ గౌడ్, నారాయణరావు, అంకం చంద్రయ్య ,పి రామ్ రెడ్డి ,ఎం రాజయ్య రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ ఉపాధ్యక్షులుగా ననుమాస కర్ణాకర్





వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ) , 28 ఫిబ్రవరి 2025. చెన్నారావుపేట, ఫిబ్రవరి 28: హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ (టు సర్వ్ ద సొసైటీ) ఉపాధ్యక్షులుగా పాత ముగ్దుంపురం గ్రామానికి చెందిన ననుమాస కర్ణాకర్ నియమితులయ్యారు.కార్యదర్శిగా దొంతి సంతోష్ గౌడ్, కార్యవర్గ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. .గతంలో కార్యవర్గ సభ్యునిగా, సంయుక్త కార్యదర్శిగా, ప్రచార కార్యదర్శిగా వివిధ హోదాల్లో పనిచేసిన ననుమాస కర్ణాకర్ ను... ఫౌండేషన్ కు ఉపాధ్యక్షులుగా నియమించినట్లు హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ అధ్యక్షులు వేములపల్లి రాజు తెలిపారు. చెన్నారావుపేటలో శు క్రవారం ఏర్పాటు చేసిన కార్యవర్గ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. పాత ముగ్దుంపురం గ్రామ ఉప సర్పంచ్ గా గతంలో పనిచేసిన కర్ణాకర్... ఒకవైపు క్రియాశీలక రాజకీయాల్లో పనిచేస్తూనే, మరోవైపు సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నట్లు తెలిపారు. అందుకే ననుమాస కరుణాకర్ ను హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ కు ఉపాధ్యక్షునిగా నియమించినట్లు వెల్లడించారు. అదే క్రమంలో చెన్నారావుపేట గ్రామానికి చెందిన దొంతి సంతోష్ గౌడ్ ను ఫౌండేషన్ కు కార్యదర్శిగా నియమించినట్లు అధ్యక్షులు వేములపల్లి రాజు తెలిపారు. చెన్నారావుపేట గౌడ సంఘం ప్రధాన కార్యదర్శిగా, అడ్తి వ్యాపారిగా సుపరిచితుడైన దొంతి సంతోష్... హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా బాధ్యతలు నిర్వర్తిస్తూ వివిధ కార్యక్రమాల్లో క్రియాశీలక పాత్ర పోషిస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలోనే దొంతి సంతోష్ ను కార్యదర్శిగా నియమించి కీలక బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. ఈ కార్యవర్గ సమావేశంలో ఉపాధ్యక్షులు వరంగంటి సంతోష్ కుమార్, కోశాధికారి నూనె సతీష్, వర్కింగ్ ప్రెసిడెంట్ చెవ్వ రాజేంద్రప్రసాద్, సంయుక్త కార్యదర్శి సంకటి రాజేంద్రప్రసాద్, ముఖ్య సలహాదారులు ఈగ సత్యనారాయణ, కుండె మల్లయ్య, గొడిశాల మల్లయ్య, కార్యవర్గ సభ్యులు బొనగాల శ్రీనివాస్, పోతు అశోక్, తాళ్లపల్లి రమేష్ పాల్గొన్నారు.===

## మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.రావుల పల్లి




ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల బిఆర్ఎస్ పార్టీ మండల కార్యాలయంలో మండల కన్వీనర్ దొడ్డి తాతారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న భద్రాచలం నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రావుల పల్లి రాంప్రసాద్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు అని మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చి దాదాపు 14 నెలలు దాటుతున్న ఇచ్చిన హామీ ఏ ఒక్కటి కూడా నెరవేర్చలేదు అని రేపు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి భద్రాచలం నియోజకవర్గ ప్రజలు బుద్ధి చెప్పడానికి రెడీగా ఉన్నారని అన్నారు. తెల్లం వెంకట్రావు బిఆర్ఎస్ పార్టీ టికెట్ మీద ఎమ్మెల్యే గా బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఎంతో కష్టపడి ఎమ్మెల్యే గా వెంకట్రావు ని గెలిపిస్తే పార్టీని మోసం చేసి అభివృద్ధి పేరుతో కాంగ్రెస్ పార్టీలో చేరారు.చేరిన దగ్గర నుండి భద్రాచలం నియోజకవర్గంలో ఏమి అభివృద్ధి చేసారో చెప్పాలన్నారు చర్ల నుండి వెంకటాపురం వెళ్ళే రహదారి ఎంత అధ్వానంగా ఉందో అభివృద్ధి పేరుతో కాంగ్రెస్ పార్టీ లో చేరిన ఎమ్మెల్యే కి కనబడట్లేదా అదేవిధంగా తాలిపేరు సాగు నీరు అందక చేతికందిన వరి పంట ఎండిపోతుంది నీటిపారుదల శాఖ అధికారులు తక్షణం స్పందించి తాలిపేరు కింద పొలాలకు నీటిని విడుదల చేయాలి అలాగే ఏకన్నగూడెం వద్ద బ్రిడ్జి కుంగి మూడు నెలలు కావస్తున్న అధికారులు కానీ ఎమ్మెల్యే కానీ ఇంతవరకు దాన్ని పట్టించుకున్న పాపాన పోలేదు అని అన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ అజీజ్.పంజా రాజు.తడికల బుల్లెబ్బాయి బీసీ సెల్ మండల అధ్యక్షులు గోరింట్ల వెంకటేశ్వరరావు.టౌన్ కార్యదర్శి గాదంశెట్టి కిషోర్.టౌన్ యూత్ కార్యదర్శి కుక్కడపు సాయి సృజన్.తదితరులు పాల్గొన్నారు.



## మీకోసం మేమున్నాం టీం ఆధ్వర్యంలో
## నర్సింగ్ చదవడం కోసం,ఆర్థిక సహాయం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం లోని అంబేద్కర్ నగర్ కు చెందిన కెంబసర్తి నర్సింహారావు నాగమణి (తాపీ పని) దంపతులకు ఇద్దరు కుమార్తెలు. పెద్ద కుమార్తె కెంబసర్తి హర్షిత చర్ల లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదివి,ఉత్తమ విద్యార్థినిగా (894) మార్కులతో ఉత్తీర్ణత సాధించారు. తదుపరి బి.ఎస్సీ నర్సింగ్ చదవడం కోసం, ఆర్థిక సహాయం నిమిత్తం మీకోసం మేమున్నాం టీం ను సంప్రదించడంతో. మేమున్నాం సంస్థకు లైఫ్ టైం అయిన జయభారతి హాస్పిటల్స్ – భద్రాచలం అధినేత గూడూరి సుదర్శన్ రావు – 10,000 / చర్ల పోలీస్ శాఖ నుండి స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఆలం రాజు వర్మ. ఎస్సై నర్సిరెడ్డి, ఎస్సై కేశవ్ – 20,000/– లను ఆర్థిక సహాయం అందించడానికి ముందుకు రావడం ఎంతో హర్షదాయకం.ఈ విధమైన ఆర్థిక సహాయం పూర్తి కోర్సు అనగా మరో మూడు సంవత్సరాలు కూడా సంస్థ నుండి అందిస్తామని చైర్మన్ డాక్టర్ నీలి ప్రకాష్ తెలిపారు.గత సంవత్సరం కూడా 3 సంవత్సరాల జి ఎన్ ఎం కోర్సుకు ఎంపికైన గౌర్ల సింధు హాసిని గొంపల్లి గ్రామ వాసి కు పూర్తి ఫీజును అనగా సంవత్సరానికి 35,000/– ను సంస్థ స్పోన్సర్ చేసిన సంగతి తెలిసిందే.సేవా కార్యక్రమాల కొరకు సంస్థ నుంచి పెట్టిన ఫండ్ రైజింగ్ పోస్టులకు పలుమార్లు స్పందించి – వితరణలు పంపిన సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజువర్మ కు ఈ సందర్భంగా చైర్మన్ డాక్టర్ లయన్ నీలి ప్రకాష్ ప్రత్యేక ధన్యవాదములు తెల్పుతూ, లిఇప్పటి వరకు సంస్థ ద్వారా సుమారు 965 సేవా కార్యక్రమాలు చేపట్టి సుమారు 85 లక్షల రూపాయల వితరణలను లబ్ధిదారులకు అందించడం జరిగిందనీ, పేద ప్రజల సంక్షేమం కోసం సంస్థ నిరంతరం కృషి చేస్తూందని తెలిపారు. అదే విధంగా విద్య వైద్యం కనీస అవసరాలు అందక ఇబ్బందుల్లో ఉన్న పేదకుటుంబాలను ఆదుకొనే దిశగా సంస్థను ముందుకు నడిపిస్తున్న దాతలందరి కీ కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో దొడ్డ ప్రభుదాస్, ప్రతాప్,కవ్వాల రాము, తాండవ రాయుడు,దొడ్డి రామ్మోహన్, తదితరులు పాల్గొన్నారు.





## ఐటీడీఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పర్యాటకులు సందర్శించడానికి ఐటీడీఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియంను సర్వ సుందరంగా వీక్షకులకు తన్మత్వయము చెందేలా ముస్తాబు చేస్తున్నందున దానికి సంబంధించిన పనులు మార్చి 10వ తేదీ నాటికి పూర్తి కావాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. మ్యూజియం కమిటీ సభ్యులతో కలిసి మ్యూజియం ఏర్పాటు చేస్తున్న బాక్స్ క్రికెట్ గ్రౌండ్ మరియు సందర్శకులకు వివిధ రకాల తినుబండారాల కొరకు సిద్ధం చేసిన పరిసరాలను బోటింగ్ సౌకర్యం కొరకు తయారుచేసిన చెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ ఒక్క పని పెండింగ్ లేకుండా మార్చి 10వ తేదీ వరకు పూర్తి కావాలని, పాతకాలపు ఇండ్లలో కావలసిన వస్తువులు సమకూర్చాలని, అన్ని తెగలకు సంబంధించిన ఆచారా వ్యవహారాలు, కట్టుబాట్లు, సాంస్కృతి సాంప్రదాయాలకు సంబంధించి బుక్లెట్ తయారు చేయించాలని, పాతకాలపు ఇంటి లోపల బయట కోయ భాషలో స్వాగతం పలికే పెయింటింగ్ వేయించాలని, మ్యూజియం ప్రాంగణం పరిధి మొత్తం విద్యుత్ కాంతులతో ప్రతిబింబించే విధంగా విద్యుత్ లైట్లు అమర్చాలని అన్నారు. ఖాళీగా ఉన్న గోడల పైన గిరిజనులకు సంబంధించిన ఫ్యామిలీ ఫోటోలు చిత్రీకరించాలని, ఇంకా ఏమైనా పాతకాలపు గిరిజనుల వస్తువులు ఉంటే త్వరితగతిన సేకరించాలని కమిటీ సభ్యులకు సూచించారు.ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఎస్ ఓ ఉదయభాస్కర్, డీఎస్ఓ ప్రభాకర్ రావు, డి ఈ హరీష్, జేడీఎం హరికృష్ణ, స్పోర్ట్స్ అధికారి గోపాల్ రావు,మ్యూజియం ఇంచార్జ్ వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన
### కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దేన రమేష్



వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ) , 28 ఫిబ్రవరి 2025. చెన్నారావుపేట మండలం లోని , అమీనాబాద్ తండా కి చెందిన దారావత్ ఈర్య అనారోగ్యంతో బాధపడుతూ కొద్ది రోజుల క్రితం చనిపోవడం జరిగింది. కావున ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గారి ఆదేశాల మేరకు తన భార్య దారావత్ పద్మ కి సీఎంఆర్ఎఫ్ 60,000/– రూపాయలు చెక్కును అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అమీనాబాద్ తండా గ్రామ పార్టీ అధ్యక్షుడు బానోత్ రవి వారితో పాటు, మార్కెట్ డైరెక్టర్ చీర అశోక్, కిసాన్ సెల్ అధ్యక్షుడు సంపత్ రెడ్డి, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బండి హరీష్, మాజీ వార్డ్ మెంబెర్స్ మురారి లలిత–శంకర్, రేవతి–దామోదర్,భీమా నాయక్, గోనె స్వామి, గ్రామ యూత్ ప్రెసిడెంట్ మురారి రఘు, బండి దిలీప్, మామిండ్ల రాజు, కర్ధురి కొమరయ్య, జెనయ్య, రాములు, ఎర్ర మల్లయ్య, మామిండ్ల కొమురయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.లి

# కొనసాగుతున్న ఉచిత వైద్య శిబిరం











ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుమధిర మహాశివరాత్రి జాతరలో శివరాత్రి రోజు నుండి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అదికారిణి డాక్టర్ బానోత్ కళా వతి భాయ్ అదేశాల మేరకు పీహెచ్ సి వైద్య అదికారి డాక్టర్ బీ సాయి పృథ్వీరాజ్ నాయక్ ఆధ్వర్యంలో మెడికల్ టీమ్ ఏర్పాటు చేసి శివాలయం ప్రాంగణంలో వైద్య శిభిరం కొన సాగుతున్నది. ఇందులో ఒక వైద్య అదికారి, ఒక ఎ ఎన్ ఎమ్ ఇద్దరు ఆశ కార్యకర్తలు ఒక సూపర్ వైజర్ ఉండి వైద్య శిభిరం నిర్వహిస్తున్నారు. ఈ క్యాంపు నందు షిఫ్ట్ లు వారిగా పీహెచ్ సి వైద్య సిబ్బంది మరియుమధిర ప్రభుత్వం హాస్పిటల్ వైద్య సిబ్బంది డాక్టర్ లు పారా మెడికల్ సిబ్బంది తిరుణాళ్ల కు వచ్చిన వారికీ ప్రధమ చికిత్స చేసి చిరు వ్యాధులకు చికిత్స అందిస్తూ న్నారు.అదే విధంగా ఈ క్యాంపు ను కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వడ్లముడి వెంకటెశ్వర్లు, డాక్టర్ పృథ్వి క్యాంపు పరిశీలన చేస్తున్నారు. జిల్లా మాస్ మీడియా విభాగం (ఆరోగ్య శాఖ లో ఒక భాగం )ద్వారా పలు వ్యాదుల గురించి చిత్రపటాల ద్వారా లంకా కొండయ్య బృందం అవగాహన చేస్తున్నారు.అదేవిధంగా పీపీ యూనిట్ డాక్టర్ లు డా మణి హర్షిత్ డా. నిరోషా బస్తీ పల్లె దవఖాన డాక్టర్ హేమలత జాహ్నవి డా. రామ్మోహన్ నాయక్ లు పారా మెడికల్ సిబ్బంది హెచ్ ఇ ఓ గోవింద్ సుబ్బలక్ష్మి, సరోజినీ దేవి ఎఎన్ఎమ్ విజయ విజయలక్ష్మి వై లక్ష్మి, పి సంధ్య టి పద్మావతి (పి పి యూనిట్ ) సావిత్రి, హెల్త్ అసిస్టెంట్ లు గుట్ట%శీ% శ్రీనివాస్ ఎస్ నాగేశ్వరావు తది తరులు పాల్గొనీ క్యాంపులో వైద్య సేవలు అందిస్తూన్నారు.

# కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో జాతీయ విజ్ఞాన దినోత్సవ వేడుకలు







ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా శుక్రవారం బెల్లంపల్లి పట్టణంలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భారత శాస్త్రవేత్త డాక్టర్ సీవీ రామన్ గారి ఘనతను స్మరించుకుంటూ, విద్యార్థులకు శాస్త్రానికి సంబంధించిన అవగాహన పెంచే ఉద్దేశ్యంతో పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు శాస్త్రీయ ప్రదర్శనలను ప్రదర్శించి, వివిధ ప్రయోగాలు చేసి, తమ ప్రతిభను చాటారు. ముఖ్య అతిథిగా హాజరైన స్కూల్ డైరెక్టర్ రవి ప్రసాద్ మాట్లాడుతూ, "శాస్త్ర విజ్ఞానం మన అభివృద్ధికి మార్గదర్శిగా నిలుస్తుంది. విద్యార్థులు కొత్త ఆవిష్కరణలను సాధించాలని, పరిశోధనా తత్వాన్ని అలవర్చుకోవాలని" పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో స్కూల్ ప్రిన్సిపాల్ ఎం.రాజారమేష్ సైన్స్ ఉపాధ్యాయులు ఎస్ వెంకటరెడ్డి, కే . అపర్ణ,కె.ఆలేఖ్య , డి సాయి సంజన, పే శ్రావణి, వి. అపర్ణ . విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శాస్త్రంలోని విభిన్న అంశాలపై నిర్వహించిన క్విజ్, పోటీలు విద్యార్థులను ఆకట్టుకున్నాయి. విజేతలకు బహుమతులు అందజేశారు.

# హాలియా టైలర్స్ ఓనం అసోసియేషన్

## ఆధ్వర్యంలోటైలర్స్ డే

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్: హాలియా:ఫిబ్రవరి:28 నల్లగొండ






జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా టైలర్స్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలోటైలర్స్ డేసందర్భంగా. కుట్టు మిషన్సృష్టికర్త "ఎలియాస్ హువే" కి ఘనంగాపుష్ప మాల అలంకరణ చేయడం జరిగింది .అనంతరంర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హాలియా టైలర్స్ ఓనర్స్అధ్యక్షులు ఆయిటిపాముల శ్రీనివాస్ మాట్లాడుతూప్రభుత్వం వెంటనే టైలరీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలనికోరారు. 50 సంవత్సరాలుదాటినప్రతి ఒక కార్మికునికి ఫించను, మరియుటైలర్ షాపులకు ఉచిత కరంటు టైలరింగ్ఫెడరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో అధ్యక్షులు గడ్డం రమణయ్య, ఆదిములుఆంజనేయులు, గడ్డం కృష్ణ, సెక్రటరీమునిని యాదగిరి, కోశాధికారి ఏ.రాము, మరియువి టి బ్రహ్మాచారి. శ్రీని వాసాచారి, చైతన్యనాయక్గడ్డం శ్రీను,రాపోలు మంగయ్య, పున్న కృష్ణ, ఏ.శంకర్ కరుణాకర్, జగన్నాధం, శ్రీను నాయక్, పున్న శివసత్యనారాయణ చారి తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ సైన్స్ డే



ప్రజాగొంతుకు న్యూస్/చౌటుప్పల్ఆధునిక భారతీయ విజ్ఞాన శాస్త్రవేత్తల పరిశోధనా ప్రతిభను అంతర్జాతీయస్థాయిలో ఇనుమడింపజేసిన వ్యక్తుల్లో సర్ సీవీ రామన్ అగ్రగణ్యుడు. వైజ్ఞానిక ఆవిష్కరణల్లో భారతీయులకు నోబెల్ రావడం గగనం. అలాంటిది సర్ సీవీ రామన్ ఆ ఘనత సాధించి సరికొత్త చరిత్రను లిఖించారు. అంతేకాదు, భౌతిక శాస్త్రంలో నోబెల్ అందుకున్న మొట్టమొదటి ఆసియా వాసిగా రికార్డు నెలకొల్పారు. పరిశోధనల కోసం భారతీయులు విదేశాలకు వెళ్లడమేంటి?. విదేశీయులే. పరిశోధనల కోసం ఇక్కడకు రావాలని చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి రామన్. సైన్సు దినోత్సవం పురస్కరించుకొని జడ్పిహెచ్ఎస్ లింగోజిగూడెంలో బయో సైన్స్ అరుణ మేడం మరియు ఫిజికల్ సైన్స్ మాధవ రెడ్డి ఆధ్వర్యంలో పిల్లలందరూ చక్కగా సైన్స్ పరికరాలను ప్రయోగాలను ఎంతో చక్కగా విషాదికరించారు వారి యొక్క ప్రతిభా విశేషాలు చూసి ప్రధానోపాధ్యాయులు కూరేళ్ల శ్రీనివాస్ పిల్లందని కూడా మెచ్చుకున్నారు అదేవిధంగా ఇలాంటి ప్రయోగాలు ఎన్నో చేసి దేశభ్యున్నతికి పాటుపడాలని ఉపాధ్యాయులు కోరారు ఈ యొక్క ప్రయోగాలను ప్రయోగాత్మకంగా తయారు చేసి అబ్బురపరిచారు విశిష్టత యొక్క ఉపయోగాత్మక ప్రయోగాలకు పూరి రామన్ ఎఫెక్టింగ్ అనే ఒక అద్భుతమైన ప్రోగ్రామ్ ని కనుక్కోవడం వల్ల కార్యక్రమానికి భౌతిక శాస్త్రంలో అద్భుతమైన ఆవిష్కరణ చేశాడని ఫిబ్రవరి 28వ తేదీని జాతీయ సైన్స్ దినంగా జరుపుకుంటున్నాం ఆయనకు నోబెల్ బహుమతి వచ్చింది ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కోరేళ్ళ శ్రీనివాస్ మాధవరెడ్డి అరుణ విజయలక్ష్మి పురుషోత్తమ చారి రమేష్ రెడ్డి అనిల్ కుమార్ మహేష్ తదితరులు పాల్గొన్నారు



# ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక కృషి

## గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి అధిక ప్రాధాన్యం.

డీసీసీ ఉపాధ్యక్షులు భీంరెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు. కుల్కచర్ల,ప్రజాగొంతుక,(ఘంటసాల పెంటయ్య) : వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలోని కుసుమ సముద్రం గ్రామంలో పరిగి ఎమ్మెల్యే డాక్టర్ రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు డీసీసీ ఉపాధ్యక్షులు భీంరెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు,మండల ఎస్టి సెల్ అధ్యక్షులు రాంచందర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని కొనియాడారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం హయాంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో ప్రతి పల్లెకు మెరుగైన రవాణా సౌకర్యాన్ని కల్పించడానికి కృషి చేస్తున్న పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డికి కుసుమ సముద్రం గ్రామ ప్రజలు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, తమ్మలి రాంచంద్రయ్య, జోగు వెంకటయ్య గౌడ్,గ్రామ అధ్యక్షులు,కార్యదర్శులు,వర్కింగ్ ప్రెసిడెంట్ పుత్ర బాబు,యూత్ కాంగ్రెస్ నాయకులు కొడుదుటి భాను,పార్టీ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడలో దళిత హక్కుల పోరాట సమితి

## మార్చి10-11-12న జరుగు సభను విజయవంతం చేద్దాం

### డి హెచ్ పి ఎస్ అధ్యక్ష కార్యదర్శులు దాసరి శ్రీధర్ దేవి పోచన్న




ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో శుక్రవారం డి హెచ్ పి ఎస్ నాయకులు సిపిఐ కార్యాలయంలో సమావేశం నిర్వహించినారు అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా దళితులకు ఆర్థిక రాజకీయ సామాజిక హక్కుల పరిరక్షణ సామాజిక న్యాయం కొరకు, కుల వివక్షత కుల నిర్మూలన కొరకు, భూమిలేని దళితులందరికీ భూమి కేటాయించాలిలిప్రైవేట్ రంగాల్లో రిజర్వేషన్లు అమలు చేయాలనిఎస్సీ సబ్ ప్లాన్ దేశవ్యాప్తంగా అమలు చేయాలనిలి దళితుల అభివృద్ధికి కేటాయించిన నిధుల దారి మళ్లించకుండా స్వయం ఉపాధి పథకాలు అమలు చేయాలని కోరుతూ, రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన పోరాటాలు నిర్వహించుటకు భవిష్యత్తు కార్యాచరణను రూపొందించుకొని రాష్ట్రవ్యాప్తంగా నిర్మాణ ప్రతిష్టను పెంపొందించుకోవడానికి మార్చి10-11-12 తేదీలలో వేములవాడలో జరుగు రాష్ట్ర సమావేశాలకు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చినారుఈ కార్యక్రమంలో డి హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దాసరి శ్రీధర్, దేవి పోచన్న,సిపిఐ పట్టణ కార్యదర్శి ఆడెపు రాజమౌళి, సిపిఐ మండల కార్యదర్శి బొంతల లక్ష్మీనారాయణ, జాడి పోచన్న ,రత్నం రాజం, మామిడి గోపి,ఆవునూరి రాజం, చిప్పకుర్తి బాపు, లింగంపల్లి రాయలింగు, రామగిరి వెంకటి, కాంపెల్లి నారాయణ, దేవనూరు కిషన్ తదితరులు పాల్గొన్నారు




## ప్రజా గొంతుక ప్రతినిధి శ్రీనివాస్ గౌడ్

పట్టభద్రులా ఎన్నికలలో మొదటిసారిగా ఓటుకు నోట్ లేకుండా నీతి నిబద్ధతతో, ఎంతో ఉత్సాహంతో ఓటింగ్ లో పాల్గొన్న పట్టభద్రులు అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు... ఓటుకు నోటు లేకుండా ఓటు వేయడం వల్ల మీ గళాన్ని వినిపించవచ్చు ప్రశ్నించవచ్చు... అలా మీ గళాన్ని వినిపించినప్పుడు ప్రభుత్వం కూడా ఏ అవినీతి లేకుండా మీకు సేవ చేయడానికి ముందు ఉంటుంది భయపడుతుంది అవినీతి పాలన చేయాలంటే....నేను ఉంటున్న మాఊరిలో %చీణూా% భాగస్వామ్యంతో నిర్వహించిన ప్రచారం వల్ల పట్టభద్రులా ఎన్నికల్లో 80 శాతం పోలింగ్ నమోదు అయింది.. ఈ సందర్భంగా %చీణూా% కూటమి తరపున పట్టభద్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము.. ?? మీ కట్టా నారాయణమూర్తి %వీదీూా ూ%/0 సూర్యనారాయణ బిజెపి అల్లవరం మండల అధ్యక్షులు??.



## ప్రజా గొంతుక ప్రతినిధి శ్రీనివాస్ గౌడ్.

సూక్ష్మ చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల దానాలపై 2024 రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్లో పాల్గొన్న పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు గారు.తేదీ 28.2. 2025 హైదరాబాద్ ఈరోజు హైదరాబాదులో సూక్ష్మ చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల విధానాలపై 2024 రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్లో పాల్గొన్న పినపాక శాసనసభ్యులు గౌరవనీయులు పాయం వెంకటేశ్వర్లు గారు,.

# పట్టభద్రుల ఎంఎల్సీ ఎన్నికల్లో తన ఓటు హక్కును వినియోగించుకున్న గడీల శ్రీకాంత్ గౌడ్

ప్రజా గొంతుక న్యూస్ ఫిబ్రవరి 28




మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ కరీంనగర్ పట్టభద్రుల ఎంఎల్సీ ఎన్నికల్లో పటాన్ చేరు నియోజకవర్గం పటాన్ చేరు పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తన మిత్ర బృందంతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్న పటాన్ చేరు మాజీ జెడ్పీటీసీ గడీల శ్రీకాంత్ గౌడ్

# కెసిఆర్ పగటి కలలు కనడం మానుకోవాలి,

కీసర్ల మహేందర్ రెడ్డి.వలిగొండ ఫిబ్రవరి 28. ప్రజా గొంతుక ప్రతినిధి.



రాష్ట్రము లొ మళ్ళీ అధికారం లోకి వస్తా నని కెసిఆర్ పగటి కలలు కంటున్నారని యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కీసర్ల మహేందర్ రెడ్డి అన్నారు.. ఆయన శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ. 14నెలలు గా అజ్ఞతం లొ ఉన్న ఆయనకు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి ఎలా కనబడుతుందని ప్రశ్నించారు, కెసిఆర్ కు ఎన్నికల అప్పుడే మాత్రమే ప్రజలు గుర్తుకొస్తారు, ప్రజలు కష్ట పడి ప్రతి పక్షం లొ కూర్చోబెడితే ప్రజా తీర్పును గౌరవించ లేదు, అసెంబ్లీకి వెళ్లడం లేదని. అని విమర్శించరు భువనగిరి నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే కుంభం.అనిల్ కుమార్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాల పట్ల ప్రజలు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని ఆయన అన్నారు.

# వాలీబాల్ పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం పోలీసుల ఆధ్వర్యంలో ములకపాడు క్రీడా మైదానంలో మొదలయిన మండల స్థాయి వాలీబాల్ పోటీలను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు.ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్,ఏఎస్పీ భద్రాచలం విక్రాంత్ సింగ్ ఐపిఎస్ లు పాల్గొన్నారు.నాలుగు రోజులు పాటు జరగనున్న ఈ మండల స్థాయి వాలీబాల్ పోటీలలో 54 టీమ్ లు పాల్గొననున్నాయి.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లోని యువత చదువుతోపాటు క్రీడల్లోను రాణిస్తూ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు.దుమ్ముగూడెం మండలంలోని ఏజెన్సీ ప్రాంత యువత కోసమే సుమారుగా రెండు కోట్ల రూపాయల వ్యయంతో పోలీసుల ఆధ్వర్యంలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.త్వరలోనే స్పోర్ట్స్ కాంప్లెక్స్ ను ప్రారంభించనున్నామని తెలియజేశారు.దుమ్ముగూడెం మండలం నుండి యువత క్రీడల్లో జాతీయస్థాయి వరకు చేరుకొని ఈ ప్రాంతానికి,జిల్లాకి,రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆశించారు.జిల్లాలోని మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే ఆదివాసి ప్రజల అభివృద్ధి మరియు సంక్షేమమే జిల్లా పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా తెలియజేశారు.ఏజెన్సీ ప్రాంతాల్లోని ప్రజలకు మరింత చేరువయ్యేలా పోలీసు శాఖ తరపున వివిధ రకాల కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.యువత దురలవాట్లకు దూరంగా ఉంటూ మంచిగా చదువుకొని తమ తల్లిదండ్రులకు ఈ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు.ఇటీవల అండర్-19 మహిళల క్రికెట్ వరల్డ్ కప్ లో అత్యద్భుత ప్రతిభ కనబరిచి ఇండియా కప్ ను సాధించడంలో కీలక పాత్ర పోషించిన గొంగిడి త్రిష కూడా మన జిల్లా ఏజెన్సీ ప్రాంత వాసి కావడం ఎంతో గర్వకారణం అని తెలిపారు.క్రీడాకారులందరూ అలాంటి వారిని స్ఫూర్తిగా తీసుకొని మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు.అదేవిధంగా ప్రజలందరూ సైబర్ నేరాల పట్ల ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.అనంతరం పోక్సో కేసులలోని నిందితులకు ప్రస్తుత చట్టాలప్రకారం ఏ విధమైన శిక్షలు అమలు అవుతున్నాయో వివరించారు.ఈ వాలీబాల్ మండల స్థాయి టోర్నమెంటును అద్భుతంగా ఏర్పాటు చేసిన దుమ్ముగూడెం పోలీసులను మరియు భద్రాచలం ఏఎస్పీ ని అభినందించారు.ఈ కార్యక్రమంలో 141 బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ రేవతి అర్జునన్,దుమ్ముగూడెం సిఐ అశోక్,ఎస్సైలు వెంకటప్పయ్య,గణేష్ లు మరియు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు ఇబ్బంది పెట్టకుండా ఇంటర్మీడియట్ హాల్ టికెట్ ఇవ్వాలి

## ఎన్ ఎస్ యు ఐ మునుగోడు నాయకులు పోతగాని శివ గౌడ్

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్మునుగోడు ఎన్ ఎస్ యు ఐ నాయకులు పోతగాని శివ గౌడ్ ఒక ప్రకటనలో ప్రైవేట్ ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఫిజులు కడితేనే హాల్ టికెట్లు ఇస్తామటున ప్రైవేట్ విద్యా సంస్థలు ఇది సమంజసం కాదని ప్రతి ఒక్క విద్యార్థికి హాల్ టికెట్స్ ఇవ్వాలని అయన కొరారు.హాల్ టికేట్ ఇవ్వని కాలేజీలపై తక్షనమె చర్యలు తీసుకొవాలని అదికరులను కొరారు. కళాశాలల ఒత్తిడి వల్ల విద్యార్థులు మానసికంగా ఒత్తిడి గురౌతారని అన్నారు.విద్యర్దుల సమస్యలపై ఎన్ ఎస్ యు ఐ పోరాటం చేస్తుందని విద్యర్దులు బయదోళన చేదవద్దని వారు కోరారు.

# అంతర్జాతీయ సైన్స్ డే ను పురస్కరించుకొని, సిద్ధార్థ పాఠశాలలో ఏర్పాటుచేసిన సైన్స్ ఫేయిర్ .

వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ) , 28 ఫిబ్రవరి 2025.






చెన్నారావుపేట మండల కేంద్రంలో గల , సిద్ధార్థ హై స్కూల్ ( సిద్ధార్థ గురుకుల విద్యాలయం ) లో అంతర్జాతీయ సైన్స్ డే పురస్కరించుకొని పాఠశాలలో ఏర్పాటుచేసిన సైన్స్- ఫెయిర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా నూతన శాస్త్ర, సాంకేతిక ఆవిష్కరణ లో యువత గ్లోబల్ లీడర్ గా ఎదగాలని,ప్రతి విద్యార్థి నూతన పరిజ్ఞానంతో కొత్త విషయాలను ఆవిష్కరించాలని , విద్యార్థులు సైన్స్ పట్ల మరింత ఆసక్తిని పెంచుకోవాలని జిల్లా సైన్సు అధికారి డాక్టర్ కె. శ్రీనివాస్ అన్నారు.అనంతరం పాఠశాలలో విద్యార్థులు ప్రదర్శించిన వివిధ ఎగ్జిబిట్లను తిలకించారు, ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ అధికారి బాలకృష్ణ, ఎంపీడీవో శ్రీ వాణి, ఎస్సై రాజేష్ రెడ్డి. ట్రస్మా డివిజన్ అధ్యక్షులు పాశికంటి రమేష్. జిల్లా ఉపాధ్యక్షులు జాంగిర్. మాజీ జెడ్పిటిసి జున్నుతుల రాంరెడ్డి. ప్రిన్సిపాల్ అండెం కరుణాకర్ రెడ్డి. ఏఎస్ఐ లక్ష్మణ మూర్తి మరియు ఉపాధ్యాయ ఉపాధ్యాయునీలు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఏనుమాముల బిసి కాంగ్రెస్ మహిళా కమిటీ ఎన్నిక

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి(నవీన్):

నగరంలోని 14 డివిజన్ ఏనుమాముల గ్రామపంచాయతీ ఆవరణలో వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు ఆదేశాల అనుసారంగా ఏనుమాముల గ్రామంలో బిసి గ్రామ కమిటీని ఎన్నుకోవడం జరిగింది.14 డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్ ఆధ్వర్యంలో నూతన కాంగ్రెస్ మహిళా కమిటీని ఎన్నుకోవడం జరిగింది.నూతన కమిటీ అధ్యక్షురాలుగా సర్వా భాగ్య.ప్రధాన కార్యదర్శి దామెర ఝాన్సీ ని ఎన్నుకోవడం అనంతరం శాలువాతో సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా సయ్యద్ ఇంతియాజ్. మాజీ సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ అడుప మహేష్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మహిళలు ఆదర్శంగా నిలవాలని ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏనుమాముల గ్రామ శాఖ అధ్యక్షులు సౌరం చిన్ని అధ్యక్షులు దామెర ఆనందం దామెర ప్రవీణ్ సౌరం మాణిక్యం ప్రకాశం డిపి సామ్యూల్ ప్రభాకర్ అభిషేకం సౌరం అభిలాష్ దాస్ సౌరం రాహుల్ వర్ధన్ కోకిల సుధాకర్ జోషి నిరంజన్ ఎస్సీ సెల్ అధ్యక్షులు పస్తం శంకర్ ఎస్ ఆర్ ఎస్ ఆర్ నగర్ గ్రామ శాఖ అధ్యక్షులు మచర్ల స్టాలిన్ బాలాజీ నగర్ అధ్యక్షులు కడెం కుమార్ పురాణం రవి తదితరులు పాల్గొనడం జరిగింది.

# జాతీయ వైజ్ఞానిక దినోత్సవం



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

చౌటుప్పల్ మండల కేంద్రంలోని టీజీఆర్ఎస్ మరియు జెసి (బాలికల) నందు జాతీయ వైజ్ఞానిక దినోత్సవం 2025 సందర్భంగా సర్, సివి రామన్ ను స్మరిస్తూ వారి సేవలను కొనియాడుతూ విద్యార్థులు వైజ్ఞానిక ప్రదర్శన ఏర్పాటు చేసి వారి కృషిని వెల్లడించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ కే సరోజమ్మ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని దేశ శాస్త్ర సాంకేతిక అభివృద్ధికి పాటుపడాలని వారిని కోరారు. అలాగే పాఠశాలలో నిర్వహించిన క్విజ్ చిత్రలేఖన వ్యాసరచన ఉపన్యాస పోటీలలో విజేతలైన వారికి అభినందన తెలియజేశారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ సైన్స్ సిబ్బంది సైన్స్ డే ప్రాముఖ్యతను వివరిస్తూ శాస్త్రవేత్తలను స్మరిస్తూ వారిని స్ఫూర్తిగా తీసుకోవాలని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమాన్ని విద్యార్థులు ఉపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ తర సిబ్బంది అందరూ పాల్గొని విజయవంతంగా నిర్వహించబడడం జరిగింది.

# పాల ఉత్పత్తిదారుల పెంపుదల పోటీలు

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు








తెలంగాణ రాష్ట్ర పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పాడి ఉత్పత్తులను పెంచే లక్ష్యంతో మధిర మండలం తొర్లపాడు గ్రామంలో ఏర్పాటుచేసిన పాల ఉత్పత్తి పెంపుదల పోటీల కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని పాడి రైతుకు తగు సూచనలు చేసిన వెటర్నరీ డాక్టర్ హేమ కుమారిఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మదిర నియోజకవర్గంలో ఇందిరా డైరీ ద్వారా పాడి రైతుల యొక్క ఆదాయ పెంపే లక్ష్యంగా చేపట్టినటువంటి కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకుంటూ ఆదాయాన్ని పెంపొందించుకోవడానికి కృషి చేస్తున్నారని కావున పశువుల పెంపకం అనేది ఒక వ్యాపకంగా చేసుకొని పశువులను సమృద్ధిగా పెంపుదల చేసుకుంటూ వాటి దూడలను కూడా ఆరోగ్యకరంగా ఉండేందుకు కృషి చేయాలని ఇటువంటి వాటిని ఎంకరేజ్ చేయడం కొరకు పాల పోటీలు మరియు ఆరోగ్యకరమైన దూడలకు పోటీలు నిర్వహించడం జరిగిందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ గోపాలమిత్ర వెంకటకృష్ణ సూపర్వైజర్ వెంకటేశ్వర్లు మరియు ఇతర క్లస్టర్లకు చెందిన గోపాలమిత్రాలు తొండలగోపవరం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చేబ్రోలు కృష్ణ తోర్లపాడు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కాశీబోయిన శ్రీనివాసరావు షేక్ కన్నా సాహెబ్ సాయి పురం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు లినరెడ్ల వెంకటరెడ్డి కాశి బోయిన లక్ష్మణ్ బాబు షేక్ నాగులు భాష షేక్ బికార్ సాహెబ్ పాడి రైతులు కొమ్ముకూరి నాగయ్య శిరం శ్రీనివాసరావు కాశి బోయిన శ్రీనివాసరావు సిర%శీ% సుధాకర్ రావు పింగళి శివారెడ్డి సిరం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీరంగూడ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన కాట శ్రీనివాస్ సుధారాణి దంపతులు ప్రజా గొంతుక న్యూస్ ఫిబ్రవరి 28



అమీన్‌పూర్ మునిసిపాలిటీ పరిధిలోని బీరంగూడ లో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో మహాశివరాత్రి ఉత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించబడ్డాయి ఈ సందర్భంగా పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శ్రీ కాట శ్రీనివాస్ గౌడ్ వారి సతీమణి సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి కాట సుధా శ్రీనివాస్ గౌడ్ స్వామివారికి అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు ఈ సందర్భంగా కాట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ మహాశివరాత్రి నిబద్ధత అచంచల విశ్వాసం త్యాగానికి ప్రతీకగా భక్తులందరూ ఉపవాస దీక్షలు జాగారాలు పాటిస్తూ భక్తి శ్రద్ధలతో శివార్చన చేయడం గొప్ప ఆనందదాయకమని పేర్కొన్నారు సృష్టి లయకారునిగా భవభయహరుడైన పరమశివుడు తెలంగాణ ప్రజలకు పటాన్ చెరు నియోజకవర్గ ప్రజలకు ఆయురారోగ్యాలను సుఖసంతోషాలను కలిగించాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు

# ఘనంగా సైన్స్ దినోత్సవం


ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్




చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ట్రినిటీ పాఠశాలలో శుక్రవారం రోజున జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా సార్ సివి రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి సైన్స్ దినోత్సవం ఘనంగా జరిపారు.ట్రినిటీ స్కూల్ ప్రిన్సిపాల్ కం డైరెక్టర్ డాక్టర్ ఉజ్జిని మంజుల మాట్లాడుతూ సివి రామన్ భారతదేశంలో సైన్స్ విభాగంలో మొట్టమొదట నోబెల్ బహుమతి అందుకున్న వ్యక్తి సివి రామన్ అలాగే భారత ప్రభుత్వం భారతరత్న అవార్డు ఇచ్చి అతని పేరు మీద ఫిబ్రవరి 28 రోజున సైన్స్ దినోత్సవం ప్రకటించింది అన్నారు అలాగే స్కూల్లో విద్యార్థులు సైన్స్ విభాగంలో వివిధ ప్రయోగాలు చేశారు ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ మరియు ఉపాధ్యాయ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# వలిగొండ తహసిల్దార్ కార్యాలయం వద్ద రైతుల ధర్నా.

ఎండిన పంట పొలాలను అధికారులు సందర్శించాలని పంట నష్టాన్ని అంచనా వేయాలి.
మాటూరి బాలరాజు రైతు సంఘం జిల్లా కార్యదర్శి డిమాండ్. వలిగొండ ఫిబ్రవరి 28 ప్రజా గొంతుక ప్రతినిధి.




వలిగొండ మండలంలో నీరు లేక వరి పంట ఎండిపోయినన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి అనితెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు డిమాండ్ చేశారు. శుక్రవారం రోజున వలిగొండ తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి ఎమ్మార్వో కు ప్రతి ఎకరాకు 25 వేల రూపాయల చొప్పున నష్ట పరిహారం ఇవ్వాలని వినతి పత్రం అందించారు. శుక్రవారం చిత్తాపురం సుంకిశాల గోలిగూడెం పులిగిల్ల కంచన పెల్లి పహిల్వాన్ పురం. టేకుల సోమవారం గ్రామాలలో ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించారు స్థానిక ఎమ్మెల్యే రైతులను ఆదుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో . ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సిర్పంగి స్వామి, రైతు సంఘం మండల కార్యదర్శి కందడి సత్తిరెడ్డి, జిల్లా నాయకులు చీర్క శ్రీశైలం రెడ్డి, మండల ఉపాధ్యక్షులు వాకిటి వెంకటరెడ్డి, మండల నాయకులు కొండే కిష్టయ్య, మంగ బాలయ్య, బందారపు ధనంజయ, రైతులు మల్లారెడ్డి, కొమ్మిడి సత్తిరెడ్డి, మొగిలిపాక ఎల్లస్వామి, పోలేపల్లి ఉప్పలయ్య, కందుల మత్స్యగిరి, దంతూరి నరసింహ, చేగురి ఐలయ్య, తో పాటు పలు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# మజీదే థక్వ ప్రారంభోత్సవంలో పాల్గొన్న సయ్యద్ వసీం

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి(నవీన్):



వరంగల్ తూర్పు నియోజకవర్గం ఎల్ బి నగర్ లో నిర్మించిన మజీదే థక్వ ప్రారంబోత్సవం లో పాల్గొన్న వరంగల్ తూర్పు కాంగ్రెస్ సినీయర్ నాయకులు,కొండా దంపతుల వీరాఅభిమాని సయ్యద్ వసీమ్.

# గ్రామపంచాయతీకి కంప్యూటర్ సామాగ్రి అందజేత

ప్రజా గొంతుక న్యూస్/నర్మెట్ట




మండల కేంద్రంలోని బొమ్మకూరు గ్రామపంచాయతీలో కంప్యూటర్ సెట్ మరియు ప్రింట్ సెట్ ను గ్రామానికి చెందిన అడ్వకేట్ చింతల యాదయ్య గ్రామ కార్యదర్శి సుజాత గారి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యదర్శి మాట్లాడుతూ అడిగిన వెంటనే కంప్యూటర్ సెట్ ను ఇచ్చినందుకు గ్రామపంచాయతీ సిబ్బంది మరియు గ్రామ ప్రజల తరఫున ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ పరశురాములు కారోబార్ మంజ నాయక్ ఇట్టబోయిన రమేష్ ఇట్టబోయిన రమేష్ పాల్గొన్నారు.

# రైతులకు సరిపడా యూరియా సరఫరా చేసిన ప్రభుత్వానికి అభినందనలు



ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సరిపడా యూరియా పంపిణీ చేస్తున్నందుకు రైతులు చాలా ఆనందంగా ఉన్నారని పైడిమడుగు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మరిపెల్లి జనార్ధన్ అన్నారు నియోజకవర్గంలోని పైడిమడుగు సహకర సంఘం ద్వారా గతంలో 501 టన్నుల యూరియా సరఫరా జరిగేదని ఇప్పుడు 11 నెలల కాలానికి గాను 450 టన్నుల యూరియాసరఫరా చేయడం జరిగిందని ఇంకా రానున్న రోజుల్లో యూరియా కూడా సరఫరా జరుగుతుందని అన్నారు కొందరు ప్రతిపక్ష పార్టీల కార్యకర్తలు ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని కానీ నిన్న విమర్శించిన రైతులే ఒక్కొక్కరు మూడెకరాల రైతు 39 బస్తాల ఏరియా తీసుకెళ్లారని అలాగే నాలుగు ఎకరాల రైతు 29 బస్తాల తీసుకెళ్లారని ఒక ఎకరానికి మొక్కజొన్న కు మూడు బస్తాల వాడాలి వరి రెండు బస్తాలు యూరియా మాత్రమే రైతులు వినియోగిస్తారని ఎక్కువ మొత్తంలో యూరియా తీసుకొని మళ్ళీ ప్రభుత్వాన్ని విమర్శించడం ఇకనైనా ప్రతిపక్షాలు మానుకోవాలని మరిపెల్లి జనార్ధన్ సూచించారు ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీటీసీ సభ్యులు అసిరెడ్డి రాజేష్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామ్మోహన్ ఎదండి మోహన్ రెడ్డి నరాల రాజశేఖర్ చిలువేరి సతీష్ తదితరులు ఉన్నారు

# శ్రీ చైతన్య భారతి హై స్కూల్ లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల



కోరుట్ల మండలం పైడి మడుగు గ్రామం లోని శ్రీ చైతన్య భారతి హై స్కూల్ లో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా పాఠశాలలో ఘనంగా వేడుకలు నిర్వహించారు.విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పిన శాస్త్ర సాంకేతికను అర్థం చేసుకొని, అధునాతన రీతిలో సైన్స్ ప్రాజెక్టులు చేశారు. ఈ ప్రయోగంలో భాగంగా ఏటీఎం మిషన్ ఎల్ఈడీ లైట్స్ ,స్వచ్ఛభారత్, సోలార్ సిస్టం వాటర్ సైకిల్ , వాటర్ ప్యూరిఫికేషన్, ఎయిర్ పొల్యూషన్, ఇరిగేషన్ ప్రాజెక్ట్ లకు సంబంధించి విద్యార్థులు వారి నైపుణ్యాలు ఉపయోగించి అందరి దృష్టిని ఆకర్షించారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన అతిథులు మరియు పాఠశాల కరస్పాండెంట్ మ్యకల శ్రీనివాస్ కల్పన లు ప్రాజెక్టులను పరిశీలించి విద్యార్థులను వారిని నిర్దేశించిన ఉపాధ్యాయులను అభినందించారు... ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు..

# టైం పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం.

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్: హాలియా:ఫిబ్రవరి:28



టైం పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం. డా"సివిరామన్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ సైన్స్ దినోత్సవం మరియు సైన్స్ ఫేర్ ను ప్రారంబించుకోవటం జరిగినది. ఈ యొక్క కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపల్ కత్తి కోటిరెడ్డి హాజరై ప్రారంభించటం జరిగింది.సీ వి.రామన్ చిత్రపటానికి పూలమాల వేసి సత్కరించడం జరిగింది . కోటిరెడ్డి మాట్లాడుతూ సైన్స్ యొక్క అవసరాన్ని గూర్చి మరియు శాస్త్ర సాంకేతిక రంగాలలో సైన్స్ యొక్క ప్రగతి ని విద్యార్థులకు వివరించారు. విద్యార్థిని విద్యార్థులు సైన్స్ కు సంబంధించిన వివిధ రకాలైన ప్రయోగాలను, పరికరాలను పరిశీలించి విద్యార్థులను ప్రశంసించి బహుమతులను ఇవ్వటం జరిగింది. విద్యార్థులు చేసిన సైన్స్ ప్రయోగాలు తల్లిదండ్రులను ఎంతో ఆకట్టుకున్నాయి . ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థుల యొక్క తల్లితండ్రులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం తక్షణ సమితి ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్లుపంపిణీ

ప్రజా గొంతుక ఫిబ్రవరి 28 డివిజన్ ప్రతినిధి  సిరం దాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ

పదో తరగతి ప్రతి విద్యార్థి జీవితంలో అత్యంత కీలకమైన దశ అని టెన్త్‌లో సాధించే మార్కులు, సబ్జెక్ట్ నైపుణ్యాలు భవితకు పునాదిగా నిలుస్తాయని సమాచార హక్కు చట్టం రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు కొర్ర కిషన్ నాయక్ అన్నారు. శుక్రవారం నాడు నాగర్ కర్నూల్ జిల్లా లోని అమ్రాబాద్, పదర,వంగూర్,చారకొండ మండలాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు సమాచార హక్కు చట్టం రక్షణ సమితి ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను పెన్నులను అందజేశారు. సందర్భంగా అధ్యక్షులు కొర్ర కిషన్ నాయక్ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులుతమ స్వశక్తితో పరీక్షలు రాసి ఉత్తమ మార్కులు సాధించేలా సన్నద్ధం కావాలని విద్యార్థుల్లో వారి సామర్థ్యాలను ఎప్పటికప్పుడు పెంపొందించుకుంటే వారు మరింత ఉన్నత విద్యను అభ్యసించేందుకు దోహదపడుతుందన్నారు. విద్యార్థులకు పదవ తరగతిపరీక్షల భయం పోవాలంటే విద్యార్థులు పక్కా ప్రణాళికతో సాధన చేయాలి అని మానసిక, శారీరకంగా దృఢంగా ఉంటేనే విద్యార్థులు ఆశించిన ఫలితాలు వస్తాయని  ఆయన అన్నారు. ప్రతీ విద్యార్థి క్రమశిక్షణ పాటిస్తూ కృషి, పట్టుదలతో చదివినప్పుడే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. అవకాశాలను, సమ యాన్ని సద్వినియోగం చేసుకొని పరీక్షలకు సన్నద్ధం కావాలని సూచించారు. పదో తరగతి విద్యార్థులు టీవీ, సెల్‌ఫోన్‌లకు దూరం గా ఉండి చదువుపై దృష్టి సారించాలన్నారు. విద్యార్థులు అందరూ కూడా 100శాతం ఉత్తీర్ణత సాధించాలని ఆయన పేర్కొన్నారు.సమాచార హక్కు చట్టం ప్రతి సామాన్య మానవునికి సహాయపడుతుందని ప్రశ్నించే తత్వం అందరిలో ఉండాలని అందరి కోసమే రూపొందించబడిందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అజీమ్, రాష్ట్ర కార్యదర్శి పగిడిమర్రి యాదగిరి కోశాధికారి ఆనంద్, ఉప్పునూతల యుటిఎఫ్ మండలాధ్యక్షులు మీసాల మల్లికార్జున్ చారకొండ మండల విద్యాధికారి ఆర్.ఝాన్సీరాణి పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిద్ధార్థ మహదేవ్, బుచ్చిబాబు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు దశరథ,మల్లయ్య, మోతీలాల్,సాయి రమేష్, దేవి, మోతీలాల్, భానుప్రియ, మల్లికంభ, ప్రసాద్ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు...







# ఘనంగా బడుగుల చంద్రశేఖర్ యాదవ్ జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక  న్యూస్, (ఫిబ్రవరి 28) సూర్యాపేట: ఐ ఎన్ టి యు సి జిల్లా కోశాధికారి బడుగుల చంద్రశేఖర్ యాదవ్ జన్మదిన వేడుకలు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ సమీపంలోని ఐఎన్ టియుసి కార్యాలయం నందు శుక్రవారం ఐఎన్ టియుసి జిల్లా అధ్యక్షుడు కాసాని పాపయ్య గౌడ్, రాపర్తి మహేష్ ల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, బాణసంచా పేల్చి, జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని పుట్టినరోజు వేడుకలు మరెన్నో నిర్వహించుకోవాలని, భవిష్యత్తులో మరిన్ని పదవులు పొందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఐఎన్ టియుసి జిల్లా సెక్రెటరీ ఎస్ కె, గౌస్ పాషా, వైస్ ప్రెసిడెంట్ జంగం మహేష్, మజ్జుభాయ్, కొత్త బస్టాండ్ ఫోర్ వీలర్ అధ్యక్షుడు ప్రవీణ్, గోదల సైదులు, కరుణాకర్ రెడ్డి, మహేష్, సైదులు, శివశంకర్, వెంకటేష్, ఫణి, అభిరామ్, నందు, మురళి, మొండి కత్తి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు

# గొప్ప భౌతిక శాస్త్రవేత్త సివి రామన్

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



చౌటుప్పల్ మండల కేంద్రంలోని చందన పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా సైన్స్ ఫెయిర్ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రిన్సిపల్ అవ్వారు రామేశ్వరి సైన్స్ ఫెయిర్ ను రిబ్బను కత్తిరించి ప్రారంభించారు.తర్వాత సివి రామన్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. తర్వాత కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ సీవీ రామన్ పూర్తి పేరు డాక్టర్ చంద్రశేఖర్ వెంకట రామన్ రామన్ ఎఫెక్ట్ కనుగొన్న గొప్ప శాస్త్ర భౌతిక శాస్త్రవేత్త. ఆయన కనుగొన్న రామన్ ఎఫెక్ట్ను ప్రభుత్వం ధృవీకరించిన రోజుని సైన్స్ దినోత్సవంగా జరుపుకుంటున్నామని కేవల 200 రూపాయలు పెట్టుబడి పెట్టి ఆసియాలోనే మొదటి నోబెల్ బహుమతి అందుకున్న వ్యక్తి అని, భారతరత్న నైట్ హుడ్ బిరుదాంకితుడు అని ఆకాశం సముద్రం నీలిరంగులో ఎందుకుంటుందని నక్షత్రాలు పగలు ఎందుకు కనబడతాయని ప్రశ్నించిన వ్యక్తి అని 12 వ ఏటనే మెట్రిక్యులేషన్ పూర్తి చేసి ఫిజిక్స్ లో గోల్డ్ మెడల్ పొందిన మొదటి వ్యక్తి అని భారత దేశ విజ్ఞాన గని అని విద్యార్థులకు తెలియజేశారు. తర్వాత విద్యార్థులు తయారు చేసిన సైన్స్ నమూనాలను తిలకించి వారిని అభినందించారు పిల్లలతో ప్రశ్నించే తత్వం నుండి ఎన్నో విషయాలు నేర్చుకుంటారని సివి రామన్ ను ఆదర్శంగా తీసుకొని ఎదగాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్వప్న పద్మ గీత రేణుక అర్చన జగదీశ్వరి జి స్వప్న రమ శ్రీలత దీప లావణ్య పూజిత తదితరులు పాల్గొన్నారు

# నేటి నుండి శ్రీ సంతోషిమాత దేవాలయంలో జీవధ్వజ పునర్ ప్రతిష్ట మహోత్సవాలు



శ్రీ సంతోషిమాత దేవస్థానం - సూర్యాపేట

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో మార్చి 1నుండి3 వరకు త్రయాహ్నిక దీక్షగా జీవధ్వజ పునర్ ప్రతిష్ట మహోత్సవాలు ఘనంగా నిర్వహించుటకు అన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని దేవాలయం  నూతన రంగుల పాటు, విద్యుత్ అలంకరణలతో విరజిల్లుతుంది.వేద పండితులు దేవాలయ ప్రధాన అర్చకులు ఇరువంటి శివరామకృష్ణ శర్మ సహాయ అర్చకులు బట్టారం వంశీకృష్ణ శర్మ ఆధ్వర్యంలో ఈ ప్రతిష్ట మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మార్చి 1న ఉదయం 11 గంటలకు కలశస్థాపన, గణపతి పూజ, స్వస్తివాచనం, గోపూజ పంచగవ్యప్రాసన, దీపారాధన, రక్షాబంధనం, దీక్ష కంకణ, వస్త్రధారణ వాస్తు, నవగ్రహ, క్షేత్రపాలక పూజలతో పాటు అగ్ని ప్రతిష్ట, వాస్తు హోమం, నిర్వహించనున్నారు. అదే రోజు  సాయంత్రం 6 గంటలకు మంటప ఆవాహన దేవతల పూజలు మూలమంత్ర జప హోమం తో పాటు జీవధ్వజముకు జలాధివాసం నిర్వహించనున్నారు. మార్చి 2 ఆదివారం ఉదయం ప్రాతంకాలిక పూజలతో పాటు సాయంత్రం 6 గంటలకు జీవధ్వజముకు ధాన్యాదివాసం, ఫల, పుష్ప, శయ్యాది వాస కార్యక్రమములు నిర్వహించనున్నారు. మార్చి 3 సోమవారం ఉదయం 10 గంటలకు రేవతి నక్షత్ర యుక్త మేష లగ్న పుష్కరాంశమున శ్రీ జగద్గురు పుష్పగిరి శంకరాచార్య మహాసంస్థాన పీఠాధిపతులు శ్రీ మత్పరమహంస పరివ్రాజకాచార్య అనంత శ్రీ విభూషిత శ్రీ విద్యా శంకర భారతి మహాస్వామి కరకమలములచే జీవధ్వజ యంత్ర ప్రతిష్టా మహోత్సవం నిర్వహించనున్నారు. ప్రతిష్ట సందర్భంగా జీవధ్వజ యంత్ర స్థాపన, బింబస్థాపన, కళాన్యాసం, కళహోమం దృష్టి దేను దర్శనం, మహా పూర్ణాహుతి, కలశోద్వాసన మహదాశీర్వచనములు, తీర్థ ప్రసాద వినియోగం, అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించనున్నారు. జీవధ్వజ పునర్ ప్రతిష్ట సందర్భంగా భక్తులు తమ ఇంటి ఆడపడుచులను ఆహ్వానించి నూతన వస్త్రములతో పండుగ వాతావరణంలో ఈ ప్రతిష్ట వేడుకల్లో పాల్గొనాలని దేవాలయ అధ్యక్ష కార్యదర్శులు నూక వెంకటేశం గుప్తా, బ్రాహ్మ0డ్లపల్లి మురళీధర్ లు తెలిపారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి అనుగ్రహం పొందాలన్నారు.



# జర్నలిస్టులకు ప్రమాద బీమా కల్పించడం సంతోషకరం - కలెక్టర్ సత్య ప్రసాద్

టీఎస్ జేయు ఆధ్వర్యంలో జర్నలిస్టుల అటాక్స్ కమిటీ పునరుద్ధరించడానికి వినతి పత్రం అందజేత

ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల





జర్నలిస్టులపై దాడులకు సంబంధించిన కమిటీని పునరుద్ధరించాలి అని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ సత్య ప్రసాద్ కు వినతి పత్రం అందజేశారు.తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం నారగౌని ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో యూనియన్ అంద చేస్తున్న  ఉచిత ప్రమాద బీమా  పత్రాలను సభ్యులకు ఈరోజు కలెక్టర్ అందచేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ..జర్నలిస్టులకు టి.ఎస్.జే.యు ఇస్తున్నటువంటి 5 లక్షల వ్యక్తిగత ప్రమాద బీమా ఇవ్వడం ఆ సంతోషకరం అని అన్నారు.విధి నిర్వహణలో భాగంగా ఎంతో మంది జర్నలిస్టులు ప్రమాదాలకు గురై ఇబ్బందులు పడుతుంటారు ఆ సమయంలో వీరికి ప్రమాద బీమా ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు.టీ.ఎస్.జే.యు రాష్ట్ర  ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ మాట్లాడుతూ... జర్నలిస్టులకు గల సమస్యలను మరియు ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో జర్నలిస్టులకు మొదట ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ నీ కోరారు.ఈ కార్యక్రమంలో టీఎస్ జేయు  రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్,రాష్ట్రా ఆర్గనైజింగ్ సెక్రటరీ అవునూరి సంపత్, కోరుట్ల నియోజకవర్గ కమిటీ గౌరవ అధ్యక్షులు దీకొండ మురళి, అధ్యక్షులు జోరిగే శ్రీనివాస్, ఉపాధ్యక్షులు పఠాన్ ఫిరోజ్ ఖాన్, కోశాధికారి ఓంకారి శ్రీనివాస్, సహాయ కార్యదర్శి కోయాల్కర్ నరేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ బోడ దివాకర్, మీడియా ఇంచార్జి నన్నాపురజ్ రవిరాజ్, ఈసీ మెంబర్లు పండిత్ రాజేందర్, సయ్యద్ ఫిరోజ్,గట్ల శ్రీనివాస్,దూది గణేష్, సభ్యులు మద్దెనపల్లి నాగేష్, బెజ్జరాపు శ్రీకాంత్, దగ్గుల అశోక్, బెజ్జరాపు శ్రీనివాస్, చౌక్కాల రవీందర్, సుద్దాల హరీష్, వెంకటరమణ, గుండవేణి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా త్రివేణి పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

ముఖ్యఅతిథిగా డాక్టర్ రాజు ముత్యాల ఎస్వీ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్
త్రివేణి పాఠశాల ప్రిన్సిపల్ పి, హరి  ప్రజా గొంతుక  న్యూస్, (ఫిబ్రవరి 28) సూర్యా పేట:





మనిషిని చీకట్లో నుంచి వెలుగులోకి తీసుకెళ్లే సాధనంగా సైన్స్ దినోత్సవాన్ని జరుపుకుంటారని ఎస్వీ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజు ముత్యాల, త్రివేణి హై స్కూల్ ప్రిన్సిపల్ పి. హరి అన్నారు. సూర్యాపేట పట్టణంలోని 60 ఫీట్ లో త్రివేణి స్కూల్ ఇంగ్లీష్ మీడియం  నందు శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జాతీయ సైన్స్ శాస్త్రవేత్త సివి రామన్ రామన్ ఎఫెక్ట్ ఆవిష్కరణ ను 1928 ఫిబ్రవరి 28 నాడు8 ప్రకటించారు. ఈ పరిశోధన ఫలితాన్ని ధ్రువపరిచిన రోజున ఫిబ్రవరి 28 జాతీయ సైన్స్ దినోత్సవంను పురస్కరించుకొని విద్యార్థిని, విద్యార్థులు పలు రకాల ప్రోడక్ట్ ను ఉపయోగించి వివిధ రకాలుగా ప్రదర్శనలు చేశారు. ఈ కార్యక్రమానికి, ముఖ్య అతిథులుగా కె ఎస్ ఆర్ రెడ్డి  మోడల్ స్కూల్ కరస్పాండెంట్ కె ఎస్ రెడ్డి, అంజలి స్కూల్ అజయ్ కుమార్, హైదరాబాద్ కాకతీయ స్కూల్ కె, సంతోష్, సంస్కార్ స్కూల్  జి, సతీష్, స్పేస్ స్కూల్ వనిల్ కుమార్, యూరోస్ కిడ్స్ సాయి, శ్రీవాణి స్కూల్ జగన్, శ్రీ వైష్ణవి స్కూల్ కిరణ్ కుమార్, న్యూ మిలీనియం కరస్పాండెంట్ లు శ్రీనివాస్ హాజరై  మాట్లాడుతూ సైన్స్ పై మక్కువతో సృజనాత్మకతను జోడించి పలు ప్రయోగాలు ప్రదర్శించడం అభినందనీయమని అన్నారు. వివిధ సబ్జెక్టుల నుంచి పలు నమూనాలు నిర్వహించిన ప్రతి విద్యార్థి, విద్యార్థులు పూర్తి అవగాహనలో కలిగి ఉన్నారని అన్నారు. ఎక్స్పరిమెంట్లో పాల్గొన్న  విద్యార్థిని, విద్యార్థులను అభినందించారు. సైన్స్ పట్ల విద్యార్థులకు అవగాహన పెంచేలా పాఠశాల యాజమాన్యం ప్రోత్సహించడం హర్షణీయమన్నారు.    కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థుల, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మహబూబ్ నగర్ కేంద్రంలో ప్రకృతి సమ్మేళనం సభ

ఉద్యమ స్ఫూర్తితో మొక్కలు నాటుదాం

ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రించడం,కాలుష్యాన్ని తగ్గించడం,

ప్రకృతి విధ్వంసాన్ని ఆపడం, పర్యావరణాన్ని పరిరక్షించుకోవడం మన బాధ్యత



ప్రజా గొంతుక /రంగారెడ్డి జిల్లా బ్యూరో మహబూబ్ నగర్ కేంద్రంలో నిర్వహించిన ప్రకృతి సమ్మేళనం సభకు తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ (టీఎస్ఎస్ఓ)రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మీసాల లక్ష్మీ నివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సభలో వారు మాట్లాడుతూ, ఉద్యమ స్ఫూర్తితో మొక్కలు నాటాలని, తెలంగాణను పచ్చదనంతో నింపాలన్న సంకల్పంతో గ్రీన్ తెలంగాణ చాలెంజ్ కార్యక్రమంలో అందరూ పాల్గొనాలని కోరారు. ప్రతి ఒక్కరు కనీసం ఐదు మొక్కలు నాటాలని, వాటిని సంరక్షించడం కూడా మన బాధ్యతగా భావించాలని ఆయన హెచ్చరించారు. ఈ సందర్భంగా, ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రించడం, కాలుష్యాన్ని తగ్గించడం, ప్రకృతి విధ్వంసాన్ని ఆపడం పర్యావరణాన్ని పరిరక్షించుకోవడం ద్వారా తెలంగాణను ఆకుపచ్చని రాష్ట్రంగా తీర్చిదిద్దుకోవాలని ఆయన అభిప్రాయపడ్డారు. విద్యార్థులు ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం అవ్వడం ద్వారా సామాజిక బాధ్యతను నిర్వహించాలని కూడా ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో రఘు ముదిరాజ్, సుధాకర్, ఏ సంపత్ కళాశాల ప్రిన్సిపాల్ నవీన్ చంద్ర గౌడ్, టీఎస్ఎస్ఓ కమిటీ సభ్యులు ఇతరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పర్యావరణ పరిరక్షణ,ఆకుపచ్చని తెలంగాణ నిర్మాణం కోసం సామూహిక ప్రయత్నాలు చేయాలని సందేశం అందించారు.

# విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించేది

## సైన్స్‌ఫేర్ అల్లూరి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.టి.మోజెస్ క్రిష్టఫర్




ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి(నవీన్):దేశాయిపేట రోడ్ లో గల ఒయాసిస్ పాఠశాలలో శుక్రవారం సైన్స్‌ఫేర్ కార్యక్రమం ఒయాసిస్ విద్యా సంస్థల చైర్మన్ డా.జె.ఎస్.పరంజ్యోతి అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న అల్లూరి కళాశాల ప్రిన్సిపాల్ మోజెస్ క్రిష్టఫర్ సైన్స్‌ఫేర్‌ను ప్రారంభించి మాట్లాడుతూ.. విద్యార్థుల్లో అంతర్లీనంగా ఉన్న నైపుణ్యాన్ని వెలుగులోకి తీసుకురావాలన్నారు. దేశంలో శాస్త్ర సాంకేతిక రంగాల్లో కొత్తపుంతలు తొక్కుతోందని సామాన్యుల కష్టాలను తీర్చే దిశగా పరిశోధనలు పురోగతి సాధిస్తున్నాయని తెలిపారు. యం.జి.యం వైద్య నిపుణులు, పాఠశాల పూర్వ విద్యార్థులు డా.ఎ.నాగరాజు మాట్లాడుతూ సమాజంలోని అసమానతలను రూపుమాపేందుకు శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానాలే అత్యుత్తమ మార్గమని తెలిపారు. పాఠశాల చైర్మన్ డా.జె.యస్.పరంజ్యోతి మాట్లాడుతూ విద్యార్థుల్లో సైన్స్‌పై ఆసక్తిపెంచి వారి ఆలోచనలకు సానపెట్టి నూతన ఆవిష్కరణలు చేసే దిశగా సైన్స్ ఫెయిర్ చేపట్టినట్లు తెలిపారు. విద్యార్థులు ముఖ్యంగా వ్యవసాయం, ఆరోగ్య, ఆహారం, ట్రాన్స్‌పోర్ట్, కమ్యూనికేషన్, ఎన్విరాన్‌మెంట్, వేస్ట్ మేనేజ్‌మెంట్, సైన్స్ ఇంజనీరింగ్, టెక్నాలజీ అనే ప్రధాన అంశాలపైన ఎగ్జిబిట్స్‌నురూపొందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ట్రెజరర్ జన్ను అరుణ పరంజ్యోతి, విద్యార్థులు వారి తల్లిదండ్రులు,ఉపాధ్యాయులుమరియు సిబ్బంది పాల్గొన్నారు.




# రాంపల్లి ప్రభుత్వ పాఠశాలలో స్వచ్ సర్వేక్షన్ అవగాహన సదస్సు

ప్రజా గొంతుక న్యూస్ ఫిబ్రవరి 28, నాగారం ప్రతినిధి.మేడ్చల్ జిల్లా, నాగారం పురపాలక సంఘంలో మున్సిపల్ కమిషన్ అధ్వర్యంలో రాంపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్వచ్ సర్వేక్షన్ అవగాహన సదస్సు నిర్వహించటం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కమిషనర్ ప్రసంగిస్తూ ప్రతి ఒక్కరూ స్వచ్ సర్వేక్షన్ కార్యక్రమంలో భాగస్వామి అయ్యి చెత్త, ప్లాస్టిక్ రహిత పురపాలక సంఘంగా తీర్చుడిద్దలంటే ప్రజలకంటే పిల్లలే ముఖ్యమని, మొక్కయి వంగనిదే మనైవంగున అలాగే పసి వయసులోనే స్వచ్ సర్వేక్షన్ గురించి అవగాహన సందేశించారు. ఈ కార్యక్రమములో కమిషనర్ ఎస్ భాస్కర్ రెడ్డి, హెడ్ మాస్టర్ యం. జమదగ్ని, డిఆర్‌సిసి కన్సల్టెంట్ విజయ లక్ష్మి, విపుల్, పాఠశాల విద్యార్థులు, మున్సిపల్ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

# వెనకాల నిలబడే వ్యవస్థ బంద్ కావాలి



ప్రజా గొంతుక /రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజక వర్గంలో బీసీ సేన కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో బీసీ సేన రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పసుపుల ప్రశాంత్ ముదిరాజ్ మాట్లాడుతూ, స్థానిక ఎన్నికల్లో జనరల్ కోటాలో బీసీల సత్తా చాటాలని మరియు వెనకాల నిలబడే వ్యవస్థ మారాలని వారు అన్నారు. బీసీ వర్గాలు భారత దేశ అభివృద్ధికి కీలక భూమిక పోషిస్తున్నాయి. వ్యవసాయం, వాణిజ్యం, సేవ రంగం, వ్యాపారం, ఉద్యోగాలు వంటి అన్ని రంగాల్లో తమ అంకితభావంతో ఎదుగుతూ దేశానికి సహకారం అందిస్తున్నాయి. కానీ, రాజకీయంగా బీసీల ప్రాతినిధ్యం తక్కువగా ఉండటం తీవ్రమైన అసమతుల్యతను సూచిస్తుంది. ఈ అసమతుల్యతను తొలగించేందుకు ఈ స్థానిక ఎన్నికలు మనకు గొప్ప అవకాశం అని వారు భావిస్తున్నారు.ఎందుకు బీసీల పాలన అవసరం? సమాజానికి న్యాయం చేయగల నాయకత్వం రావాలి. ప్రజా సమస్యలపై పని చేసే నాయకులు అధికారం పొందాలి. బీసీల సంక్షేమం కోసం పోరాడే హక్కుగా రాజకీయంగా బలమైన స్థానాన్ని నిర్మించుకోవాలని వారు అన్నారు. ఈ ఎన్నికల్లో బీసీల భాగస్వామ్యం పెరగాలి. మన బలాన్ని గుర్తించి, బీసీ వర్గాల అభ్యర్థులను గెలిపించాలి. ఒకరి ఓటు మరొకరి భవిష్యత్తును నిర్ణయిస్తుంది! కాబట్టి, మన సామూహిక శక్తిని అర్థం చేసుకుని, ఈ ఎన్నికల్లో బీసీల విజయాన్ని ఖాయం చేయాలి.బీసీలు ఎవరికి ఓటు వేయాలి?బీసీల అభివృద్ధిని ప్రోత్సహించే వారికి, బీసీ వర్గాలకు అన్యాయం చేయని వారికి, బీసీల హక్కులను కాపాడే వారికి మాత్రమే ఓటు వేసే సమయం ఇది. రాజకీయ పార్టీల వాగ్దానాలకు మోసపోకుండా, వాస్తవానికి దగ్గరగా ఉండే నాయకులను ఎంచుకోవాలి.మనం వెనుకబడి ఉండకూడదు! పార్టీలు మనల్ని ఓటు బ్యాంక్‌గా చూసే రోజులు పోయాయి. పాలనలో మనకు రావాల్సిన స్థానం, హక్కు, గౌరవం సాధించుకోవాలి. బీసీల నాయకత్వాన్ని బలంగా నిలబెట్టి, అధికారం మన చేతుల్లోకి తీసుకురావడమే ఈ ఎన్నికల అసలు లక్ష్యం. బీసీల పరిపాలన %-% సమాజ అభివృద్ధి,అనే నినాదంతో ముందుకు సాగుదాం. మనం ఒక్కటిగా ఉన్నప్పుడే బలమైన శక్తిగా మారగలం. స్థానిక స్థాయిలో బీసీ నాయకత్వాన్ని ప్రోత్సహించి, గెలిపించి, అధికారంలోకి తెచ్చే బాధ్యత మనదే! మన హక్కుల కోసం మనమే పోరాడాలి %-% మన భవిష్యత్తును మనమే నిర్మించాలి! ఈ ఎన్నికలు బీసీ వర్గాల భవిష్యత్తును,నిర్ణయించబోతున్నాయి. కాబట్టి, ప్రతి ఓటు బీసీ అభివృద్ధికి దోహదపడేలా ఉండాలి. మన బలాన్ని, మన ఐక్యతను నిరూపిద్దాం! ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు.బీసీ సేన అసెంబ్లీ అధ్యక్షులు కత్తి చంద్రశేఖరప్ప,అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి భూషణ్ నరేష్,అసెంబ్లీ కోశాధికారి చందూలాల్ జమాల్పూర్,అసెంబ్లీ యువజన ఉపాధ్యక్షులు శివ ముదిరాజ్ షాద్ నగర్ టౌన్ అధ్యక్షులు బీసీ సేన తంగేడుపల్లి శంకర్,ప్రధాన కార్యదర్శి షాద్ నగర్ బిసి సేన మల్కాపురం రవి,ఉపాధ్యక్షులు వరప్రసాద్ భాగ్యనగర్ కాలనీ,అధ్యక్షులు సురేందర్ గౌడ్,ఉపాధ్యక్షులు సాయిలు, ఫరూక్నగర్ మండల్,అధ్యక్షుడు మేకల వెంకటేష్ - ఉపాధ్యక్షులు మార్గం భద్రప్ప,11వ వార్డు అధ్యక్షులు మడంపల్లి శివకుమార్,అధ్యక్షులు ఇష్కం గారి హరికుమార్,తదితర నాయకులు పాల్గొన్నారు.

# సమాజానికి దిక్సూచిలా విద్యార్థులు ఎదగాలి...



(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి )షేక్ షాకిర్: నాగార్జున సాగర్ నియోజక వర్గం: ఫిబ్రవరి:28నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం నందికొండస్థానిక సెయింట్ జోసెఫ్ పాఠశాలలో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్నిఘనంగా నిర్వహించారు.విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో విద్యార్థులు శాస్త్రీయ, సాంకేతిక కార్యకలాపాలను వివరించడానికి, ప్రాథమిక శాస్త్రాలలో కొన్ని అంశాలను ప్రదర్శించడానికి అనేక శాస్త్రీయ ప్రదర్శనలు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిస్టర్ లలిత మాట్లాడుతూ ఉదయం 10.00గంటలకు ప్రారంభమైన ఈ కార్యక్రమం జాతీయ సైన్స్ దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ, ప్రొఫెసర్ సి.వి. రామన్ నోబెల్ బహుమతిని గెలుచుకోవడానికి దారితీసిన రామన్ ఎఫెక్ట్ యొక్క ఆవిష్కరణను గుర్తుచేస్తూ ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, సైన్స్ డేలో అన్ని సబ్జెక్టుల నుంచి వివిధ నమూనాలు ప్రదర్శించారని విద్యార్థులు సమాజానికి దిక్సూచిలాఎదగటానికి ఇవి ఉపయోగపడతాయని అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సిస్టర్ మల్లవరపు మత్తిన, సిస్టర్ క్లారా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# హాల్ టికెట్ ఇవ్వని ప్రైవేటు కళాశాలపై చర్యలు తీసుకోవాలి



ప్రజా గొంతుకు న్యూస్/ చౌటుప్పల్ సమాచార హక్కు రక్షణ చట్టం -2005 యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు దబ్బటి శేఖర్ పత్రికా ప్రకటనలో మాట్లాడుతూ మార్చి 5 తేదీన ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగుతున్న సందర్భంగా ఫీజుల పేరుతో ఇబ్బంది పెట్టిన విద్యార్థిని విద్యార్థులకు హాల్ టికెట్ ఇవ్వని ప్రైవేటు కళాశాల పై అధికారులు స్పందించి చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని పత్రికా ముఖంగా దబ్బటి శేఖర్ అధికారులకు విజ్ఞప్తి చేశారు.

# సమాచార హక్కు చట్టం తక్షణ సమితి ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్లు పంపిణీ




ప్రజా గొంతుక ఫిబ్రవరి 28 డివిజన్ ప్రతినిధి సిరం దాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండపదో తరగతి ప్రతి విద్యార్థి జీవితంలో అత్యంత కీలకమైన దశ అని టెన్త్‌లో సాధించే మార్కులు, సబ్జెక్ట్ నైపుణ్యాలు భవితకు పునాదిగా నిలుస్తాయని సమాచార హక్కు చట్టం రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు కొర్ర కిషన్ నాయక్ అన్నారు. శుక్రవారం నాడు నాగర్ కర్నూల్ జిల్లా లోని అమ్రాబాద్, పదర,వంగూర్,చారకొండ మండలాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు సమాచార హక్కు చట్టం రక్షణ సమితి ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను పెన్నులను అందజేశారు. సందర్భంగా అధ్యక్షులు కొర్ర కిషన్ నాయక్ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులుతమ స్వశక్తితో పరీక్షలు రాసి ఉత్తమ మార్కులు సాధించేలా సన్నద్ధం కావాలని విద్యార్థుల్లో వారి సామర్థ్యాలను ఎప్పటికప్పుడు పెంపొందించుకుంటే వారు మరింత ఉన్నత విద్యను అభ్యసించేందుకు దోహదపడుతుందన్నారు. విద్యార్థులకు పదవ తరగతిపరీక్షల భయం పోవాలంటే విద్యార్థులు పక్కా ప్రణాళికతో సాధన చేయాలి అని మానసిక, శారీరకంగా దృఢంగా ఉంటేనే విద్యార్థులు ఆశించిన ఫలితాలు వస్తాయని ఆయన అన్నారు. ప్రతీ విద్యార్థి క్రమశిక్షణ పాటిస్తూ కృషి, పట్టుదలతో చదివినప్పుడే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. అవకాశాలను, సమ యాన్ని సద్వినియోగం చేసుకొని పరీక్షలకు సన్నద్ధం కావాలని సూచించారు. పదో తరగతి విద్యార్థులు టీవీ, సెల్‌ఫోన్‌లకు దూరం గా ఉండి చదువుపై దృష్టి సారించాలన్నారు. విద్యార్థులు అందరూ కూడా 100శాతం ఉత్తీర్ణత సాధించాలని ఆయన పేర్కొన్నారు.సమాచార హక్కు చట్టం ప్రతి సామాన్య మానవునికి సహాయపడుతుందని ప్రశ్నించే తత్వం అందరిలో ఉండాలని అందరి కోసమే రూపొందించబడిందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అజీమ్, రాష్ట్ర కార్యదర్శి పగిడిమర్రి యాదగిరి కోశాధికారి ఆనంద్, ఉప్పునూతల యుటిఎఫ్ మండలాధ్యక్షులు మీసాల మల్లికార్జున్ చారకొండ మండల విద్యాధికారి ఆర్.ఝాన్సీరాణి పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిద్ధార్థ మహదేవ్, బుచ్చిబాబు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు దశరథ,మల్లయ్య, మోతీలాల్,సాయి రమేష్, దేవి, మోతీలాల్, భానుప్రియ, మల్లికంభ, ప్రసాద్ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు...





# ఎన్నికలలో ఇచ్చిన ఆరు గ్యారంటీలను తక్షణమే అమలు చేయాలి

ఎం సిపిఐ యు ఆధ్వర్యంలో చివ్వెంల తహశీల్దార్ కు వినతిపత్రం అందజేత

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీ లను అమలు చేయాలని కోరుతూ ఎం సిపిఐ యు తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శుక్రవారం చివెంల ఎమ్మార్వో కి వినతి పత్రం అందజేశారు. ఎం సి పి ఐ యు పార్టీ జిల్లా కార్యదర్శి షేక్ నజీర్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలు తెలంగాణ ప్రజలను నిర్బంధ విధానాలతో స్వేచ్ఛ స్వాతంత్రాలను హరించి ప్రశ్నించి ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేసే స్వేచ్ఛ వాతావరణం లేకుండా చేసిన బిఆర్ ఎస్ పార్టీని రాష్ట్ర ప్రజలు ఓడించి ఉన్న ఆశలతో ఆశలతో మీకు ఓటు వేసి అధికారంలోకి తెచ్చారు. అందుకోసం ప్రజలు చేసిన త్యాగం కేసిఆర్ రాష్ట్ర ఖజానాను దివాలా తీయించి మిగులు బడ్జెట్ గా ఉన్న రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని మీకు అనేక సభల్లో చెబుతూనే దివాలా తీసిన రాష్ట్ర బడ్జెట్ను దృష్టిలో పెట్టుకోకుండా ప్రజలకు అరచేతుల వైకుంఠ చూపించి ఆరు గ్యారెంటీ లతో పాటు 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారు. మిర్చి రైతాంగానికి రాష్ట్ర ప్రభుత్వం గిట్టుబాటు ధరతో బోనస్ ప్రకటించి కొనుగోలు చేసి మిర్చి రైతాంగాన్ని పసుపు రైతాంగాన్ని ఆదుకోవాల్నిజాబ్ క్యాలెండర్ ప్రకటించి ఖాళీగా ఉన్న రెండు లక్షల ఉద్యోగాలను 6 నెలల్లో పూర్తి చేయాలి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 4000 రూపాయల నిరుద్యోగ భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. శాసనసభ చట్ట సభల్లో బీసీలకు బిసి జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్ కల్పించే తీర్మానం ఆమోదించి కేంద్ర ప్రభుత్వంపై వ్యక్తిని దేవాలయన్న విద్యా హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని కోరారు. చేస్తున్న జాతీ కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు జరిగిన అన్యాయంపై రాష్ట్ర వ్యాప్తంగా ఒత్తిడి పెంచే విధంగా ప్రభుత్వం కార్యాచరణ ప్రకటించి ఢిల్లీకి అఖిలపక్ష పార్టీల బృందాన్ని తీసుకుపోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సూర్యాపేట జిల్లా సహాయ కార్యదర్శి ఏపూరి సోమన్న పట్టణ నాయకులు షేక్ ఆసిఫ్, నుకపంగువైభవ్, తదితరులు పాల్గొన్నారు

# రైతుల అభ్యున్నతికి పాటుపడతాం

రైతులు తీసుకున్న రుణాలు చెల్లించి ప్రాథమిక సహకార సంఘానికి సహకరించాలి.
పాలకవర్గం సమక్షంలో సర్వసభ్య సమావేశం.
డిసిసి డైరెక్టర్,పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య.




కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల ఉమ్మడి మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మినీ ఫంక్షన్ హాల్ లో డిసిసి డైరెక్టర్, పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య ఆధ్వర్యంలో పాలకవర్గ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక సంవత్సరాన్ని పురస్కరించుకొని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో రైతులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి సహకార సంఘ అభివృద్ధికి పాటుపడాలని తెలిపారు. బంగారు రుణాలు గాని క్రాప్ లోన్ గాని ఎల్టి లోన్లు గాని తీసుకున్న రైతులు వడ్డీ పెరగకుండా ప్రతినెల కొంత అమౌంట్ కట్టుకుంటే బాగుంటుందని పేర్కొన్నారు. ఉమ్మడి కుల్కచర్ల మండల పరిధిలోని చాలామంది రైతులు వ్యవసాయ అభివృద్ధి కొరకు రుణాలు పొంది ఉన్నారు. తీసుకున్న రుణాలను ఎలాంటి లోటుపాట్లు లేకుండా వడ్డీలు పెరగక ముందే సకాలంలో కట్టుకొని మరిన్ని రుణాలను తీసుకోవడానికి ఎంతో ఆస్కారం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు భీంరెడ్డి,ఎఎంసీ చెర్మన్ ఆంజనేయులు,సొసైటీ వైస్ చెర్మన్ నాగరాజ్,చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అశోక్ కుమార్,సీఈఓ బక్క రెడ్డి,మేనేజర్ ఆంజనేయులు,పాంబండ రామలింగేశ్వర దేవాలయం చెర్మన్ కోట్ల మహిపాల్ రెడ్డి,కార్యదర్శి గోపాల్,మాజీ సర్పంచ్ జోగు వెంకటయ్య,పాలక వర్గం సభ్యులు కొండయ్య, కటికే నర్సిములు, ఆమ్లా నాయక్,కృష్ణయ్య, భీమయ్య,తుప్పలిరత్నమ్మ,సత్యమ్మ,తమ్మలిరాంచెంద్రయ్య,మాజీ ఎంపీటీసీ ఆనందం,రాంరెడ్డి,వెంకటయ్య,వెంకటేష్,శ్రీనివాస్,రఘు,మొగులయ్య, యాదయ్య,శ్రీను,ప్రాథమిక సహకార సంఘం సిబ్బంది,రైతులు,తదితరులు పాల్గొన్నారు.

# నేటి విద్యార్థులే రేపటి శాస్త్రవేత్తలు



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్సమాజంలోని అన్ని రుగ్మతలకు సైన్స్ ఔషధం . దానిని అందిపుచ్చుకోవడానికి నేటితరం విద్యార్థులే రేపటి శాస్త్రవేత్తలుగా ఎదగాల్సిన అవసరం ఉందని శోభ లైఫ్ సైన్స్ ప్రైవేట్ లిమిటెడ్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ డాక్టర్ బి.నాగిరెడ్డి అన్నారు. శుక్రవారం రోజున సైన్స్ డే సందర్భాన్ని పురస్కరించుకొని విద్యార్థులు ఏర్పాటు చేసిన వైజ్ఞానిక ప్రదర్శన తిలకించిన తర్వాత వారు పై విధంగా స్పందించారు. ప్రారంభంలో మానవుడు ప్రకృతి పరిశీలన , ప్రకృతితో నిత్యం తాను పడిన సంఘర్షణ నుండి ప్రకృతి రహస్యాలను క్రోడీకరించి వాటిని ఒక క్రమ పద్ధతిలో సమాజానికి అందించారు. రాను రాను కాలంలో అనేక మార్పులు వచ్చినందున విద్యార్థుల శాస్త్రీయ అవగాహనకు పాఠశాల కేంద్రమైంది. భౌతిక శాస్త్రం రసాయన శాస్త్రం, జీవశాస్త్రం సాంఘిక శాస్త్రం అను వాటిని తాము చదువుతున్నప్పుడు తమ మనసులో కలిగిన మరో కొత్త విషయాలకు విద్యార్థులు తమ సృజన జోడించి ప్రదర్శించడం ఎంతో బాగుందని వారు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ప్రాథమిక పాఠశాల నుండి హైస్కూల్ వరకు విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు వీరు నో వేస్ట్ లో కాస్ట్ పద్ధతిలో తమ చుట్టూ ఉన్న అక్కరకురాని వస్తువులను సేకరించి సబ్జెక్టు వారిగా తయారుచేసి,ప్రదర్శించిన తీరు సందర్శకులను ఆశ్చర్యపరిచింది. మానవ ఆలోచనలకు అనుగుణంగా శాస్త్రీయ సూత్రాలను,ఎలా ఉపయోగకరంగా మార్చుకోవచ్చునో తాము తయారుచేసిన పరికరాల ద్వారా అనర్గళంగా మాట్లాడుతూ పిల్లలు వ్యక్తం చేశారు. ఒక చర్య మరో చర్యకు, పాతది కొత్త దానికి ఎలా దారితీస్తుందో చెప్పారు. తమ పిల్లలు ఇంట్లో ఎంతో సాధారణంగా కనిపిస్తారని, వారు తయారుచేసిన కార్యక్రమాలు పరికరాలు, చెప్పే తీరు చూస్తే మాకు ఎంతో సంతోషం కలుగుతుందని విజ్ఞాన ప్రదర్శనను సందర్శించిన తల్లిదండ్రులు అభిప్రాయం వ్యక్తం చేశారు. శ్రీ చైతన్య పాఠశాలల అసిస్టెంట్ జనరల్ మేనేజర్ టి. సతీష్ మాట్లాడుతూ సైన్స్ కు సంబంధించి భవిష్యత్తులో స్పేస్ సెంటర్లో మానవ జీవనానికి అవకాశాలను వెతకడం, మానవ శరీర నిర్మాణం గురించి, పర్యావరణం గురించి, సాంఘిక శాస్త్రానికి సంబంధించి ప్రాజెక్టుల నిర్మాణం, భూకంపాలు వాటి వెనకాల ఉన్న సూత్రాలు సంభవించే మార్పుల గురించి పిల్లల ఆలోచనలు చెప్పుకోదగ్గరిగా ఉన్నాయి అని అన్నారు. ఎంతో సందడిగా జరిగిన ఈ కార్యక్రమంలో, శోభ లైఫ్ సైన్స్ ప్రైవేట్ లిమిటెడ్ డిప్యూటీ ఇంజనీర్ శివారెడ్డి సురేష్ గారు, ఆర్ ఐ ఎం. వెంకట్ రెడ్డి గారు, కోఆర్డినేటర్ రఘువంశీ ,ప్రిన్సిపల్ శ్రీమతి శ్వేతా బాన్స్, ఏవో గోపి చంద్, డీన్ దుర్గాప్రసాద్, ఉపాధ్యాయులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పర్యవేక్షణ కరువు..ఇష్టరాజ్యంగా వ్యవహారం.

ఎన్ని సంఘటనలు జరిగినా మార్పులు రావా?ప్రైవేట్ వాహనాలలో పిల్లల బాధ్యత ఎవరిది?విద్యార్థుల భద్రత కోసం ఏం చేస్తున్నారు?మారాల్సింది తల్లిదండ్రులా? యాజమాన్యాలా? అధికారులా?వాహనాల తనిఖీలు మున్నాళ్ళ ముచ్చటగానే మిగిలాయా?ఇందులో తప్పెవరిది? విద్యార్థులను పరామర్శించిన స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజా గొంతుక /రంగారెడ్డి జిల్లా బ్యూరో



ఒకవైపు విద్యా శాఖ, ఇంకోవైపు యాజమాన్యం మైత్రితో చాలామంది విద్యార్థులు, తల్లిదండ్రులలో తెలియని అయోమయం, భయం, ఆందోళనలకు తెరలేపినట్లు అయ్యింది. ఇది ఇప్పుడు కాదు, చాలా సంవత్సరాలనుండి జరుగుతున్నా, నేటికి ఏ శాఖ అధికారులలో కూడా సరైన స్పందన రాలేదనే చెప్పుకోవచ్చు. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలకు ఫీజులు పెంచడం మీద ఉన్న సోయి, విద్యార్థుల భద్రత మీద లేదనే చెప్పుకోవచ్చు. దీనికి తోడు కొంతమంది అధికారులు సహకారం, తల్లిదండ్రుల పిసినారి తనం, వెరసి పిల్లల ప్రాణాలకు ముప్పు ఏర్పడిందనే విద్యార్థి సంఘాలు అగ్రహిస్తున్నాయి. ఇక వివరాల్లోకి వెళితే, నేటి శుక్రవారం ఉదయం నియోజకవర్గం నందిగామ మండలం వీర్లపల్లి, చర్ల అంతిరెడ్డి గూడ, అప్పారెడ్డి గూడ గ్రామాలకు చెందిన 15 మంది చిన్నారులను ప్రైవేట్ (సత్యసాయి స్కూల్)కు ప్రైవేట్ వాహనం ఆటోలో పాఠశాలకు తీసుకొచ్చే క్రమంలో రెడ్ రోజ్ ఫంక్షన్ హాల్ వద్ద రాంగ్ రూట్లో వస్తున్న బైక్ ను తప్పించబోయి అదుపు తప్పడంతో విద్యార్థులకు చిన్నపాటి గాయాలతో బయటపడ్డారు. భారీ ప్రమాదం నుండి విద్యార్థులు బయటపడటంతో తల్లిదండ్రులు, రోడ్డుపై వెళ్లే ప్రయాణికులు, వాహనదారులు కూడా ఊపిరి పీల్చుకున్నారని చెప్పవచ్చు. లేకుంటే అటు ఇటుగా అయినా ఏం జరిగినా ఊహించని విషాదంలో అందరూ ఉండాల్సిన పరిస్థితి ఏర్పడుతుండేనని స్థానికులు అంటున్నారు.

**ఇన్సూరెన్స్ టైం పూర్తి..తనిఖీలేక్కడా**

చాలా ప్రైవేట్ పాఠశాలల బస్సులలో ఇన్సూరెన్స్ టైం పూర్తయ్యి ఏడాది గడచినా కొన్ని బస్సులు కొంతమంది అధికారులకు తెలియకనో లేక ఏదైనా అయితే మాకు తెలిసిన అధికారులే ఉన్నారు కదా ఏమౌతుందనో గానీ దర్జాగా రోడ్లపై బస్సులను నడుపుతున్నారని విద్యార్థి సంఘాలు, ప్రజా సంఘాలు మండిపడుతున్నారు.

**నిర్లక్ష్యానికి నిదర్శనం..ప్రమాదాలకు గురౌతున్న ప్రైవేట్ వాహనాలు.**

వీర్లపల్లి, చర్ల అంతిరెడ్డి గూడ, అప్పారెడ్డి గూడ గ్రామాలకు చెందిన చిన్నారులు ఆటోలో పాఠశాలకు బయలుదేరి వెళుతుండగా ఆటో బోల్తా పడిన విద్యార్థులను ఈ ఘటనలో గాయపడ్డ పలువురు విద్యార్థులను చికిత్స నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించగా వారిని నియోజకవర్గం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, టిఆర్ఎస్ నాయకులు మురళి కృష్ణ యాదవ్ పరామర్శించడం జరిగింది. ఇంతవరకు బాగానే ఉన్నా మరి సంబంధిత అధికారులు అటు ప్రైవేట్ వాహనాలపై, పాఠశాలలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని విద్యార్థి, ప్రజా సంఘాలు ప్రశ్నిస్తున్నారు. అధికారులు ఎలాంటి చర్యలు చేపడుతారో చూడాలి ఇక...!

# సొరంగ మార్గంలో జరుగుతున్న రెస్క్యూ చర్యలు

ఈ ఆపరేషన్ లో 250 మంది సింగరేణి రెస్క్యూ సిబ్బంది
అవిశ్రాంత కృషి జరుపుతున్న రెస్క్యూ సిబ్బంది




ప్రజా గొంతుక న్యూస్ ఫిబ్రవరి 28/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (సింగరేణి భవన్) ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎస్.ఎల్.బి.సి. వద్ద కీలక రెస్క్యూ ఆపరేషన్లో సింగరేణి బృందాలు ఉత్సాహంగా పాల్గొంటున్నాయి. శుక్రవారం సాహసోపేతంగా సొరంగ మార్గంలో జరుగుతున్న రెస్క్యూ చర్యలను సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ స్వయంగా పరిశీలించారు. సంస్థ ఛైర్మన్ తమతో పాటు ఈ రెస్క్యూ ఆపరేషన్లో పాల్గొనడంతో సిబ్బంది మరింత ఉత్సాహంతో పని చేస్తున్నారు. ఎన్. డి ఆర్.ఎఫ్ కల్నల్ తో కలిసి సింగరేణి ఛైర్మన్ 14 కిలోమీటర్ల సొరంగ మార్గంలో ప్రమాద స్థలి చేరువ వరకు పరిస్థితిని



సహాయక చర్యలను పరిశీలించారు. సింగరేణి రెస్క్యూ బృందాల ఆధ్వర్యంలో జరుగుతున్న గ్యాస్ కటింగ్ పనులను ఆయన దగ్గరగా ఉండి పర్యవేక్షించారు. ట్రాకు పునరుద్ధరణ జరగాలంటే దానిపై కూలిన టన్నెల్ బోరింగ్ మిషన్ (టీ.బి.ఎం) భాగాలను తొలగించాల్సి ఉంటుంది. ఈ పనిలో సింగరేణి రెస్క్యూ సిబ్బంది తమ వద్ద గల అత్యాధునిక గ్యాస్ కటింగ్ యంత్రాల ద్వారా ఇనుప పైపులను, గడ్డర్లను కత్తిరిస్తూ వేరు పరుస్తున్నారు. ప్రమాదం జరిగిన ప్రదేశానికి చేరుకోవడం కోసం ఈ ట్రాక్ పునరుద్ధరణ అత్యవసరం కనుక దీనిపై సింగరేణి రెస్క్యూ బృందాలు నిరంతరాయంగా పనిచేస్తున్నాయి. అదే సమయంలో ట్రాక్ మీద పేరుకుని ఉన్న బురద మట్టిని కూడా రెస్క్యూ బృందాలు తొలగిస్తున్నాయి. మొత్తం 250 మంది సింగరేణి రెస్క్యూ సభ్యులు 24 గంటలు ఈ పనిలో పాల్గొనేందుకు వీరిని నాలుగు షిఫ్టులకు తగిన విధంగా విభజించడం జరిగింది. రక్షణ సూత్రాలు పాటిస్తూ ఇచ్చిన పనిని సమర్థంగా పూర్తి చేయాలని సంస్థ ఛైర్మన్ రెస్క్యూ సిబ్బందికి సూచించారు. ఇదిలా ఉండగా ఎన్జీఆర్ఐ బృందాలు వారు ప్రమాద స్థలానికి చేరుకోవడానికి భూమి తొలిచే యంత్రాల (గ్రౌండ్ పెనట్రేటింగ్ ఇన్స్ట్రుమెంట్స్)ద్వారా ఐదు అనుకూలమైన ప్రాంతాలను ఎంపిక చేశారు. ఈ ప్రదేశాలలో తవ్వకాన్ని సమర్థంగా నిర్వహించడం కోసం ఎన్డిఆర్ఎఫ్ మరియు సింగరేణి బృందాలకు పనులు పురమాయించారు. దీనిలో సింగరేణి రెస్క్యూ బృందాలు అలుపెరగకుండా సమర్థంగా ముందుకు సాగుతున్నాయి. శుక్రవారం నాడు ప్రారంభమైన ఈ రెస్క్యూ ఆపరేషన్ ప్రత్యక్ష పరిశీలన, పర్యవేక్షణలో సంస్థ ఛైర్మన్ ఎన్.బలరామ్ తోపాటు జనరల్ మేనేజర్ రెస్క్యూ శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. అలుపెరగకుండా, అంకితభావంతో రెస్క్యూ సేవలందిస్తున్న సిబ్బందిని ఛైర్మన్ అభినందించారు. ఇచ్చిన లక్ష్యాలు సాధించాలని ఆయన సూచించారు

# శాస్త్రీయంగా ఆలోచించండి.

## శాస్త్రవేత్తలై సమాజానికి సేవ చేయండి.

షేఖ్ అబ్దుల్ బాసిత్మో డ్రన్ ఇఖ్రా స్కూల్




ప్రజా గొంతుక న్యూస్ ఫిబ్రవరి 28/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (రామవరం) జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా కొత్తగూడెం మున్సిపాలిటీ 12 వ వార్డు సుభాష్ చంద్రబోస్ నగర్ రామవరం లోని మోడ్రన్ ఇఖ్రా స్కూల్ లో ప్రముఖ శాస్త్రవేత్త సర్ సి.వి రామన్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు సైన్స్ మానవ సమాజానికి చేస్తున్న మేలు గురించి చక్కగా వివరించారు. సైన్స్ రంగంలో భారతీయ శాస్త్రవేత్తలు, సార్ సి వి రామన్, ఎ బి జె అబ్దుల్ కలాం, సుభాష్ చంద్రబోస్, మేరీ విలీయం, చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. వారి భాట లో నడిచి దేశాభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా చిన్నారులు చేసిన ప్రయోగాలు ఆలోచింపజేసాయి. విజ్ఞాన శాస్త్రం గొప్పతనాన్ని గురించి తెలుపుతూ చేసిన నృత్యం గానం విద్యార్దులను అలరించాయి ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ షేఖ్ అబ్దుల్ బాసిత్, ప్రధాన అధ్యాపకురాలు పర్వీన్ సుల్తానా, టీచర్లు నీలా, సరస్వతి, ప్రసన్న, విజయలక్ష్మీ, జేఫీషా, అనితా తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులను పరామర్శించిన బీసీ సేన నాయకులు





ప్రజా గొంతుక /రంగారెడ్డి జిల్లా బ్యూరో షాద్ నగర్ పట్టణంలోని శ్రీ సత్య సాయి ప్రైవేట్ పాఠశాల విద్యార్థులు ఆటో ప్రమాదానికి గురై గాయపడ్డారు. నందిగామ మండలంలోని వీర్లపల్లి, చర్ల అంతిరెడ్డి గూడ, అప్పారెడ్డి గూడ గ్రామాలకు చెందిన 15 మంది విద్యార్థులు ఉదయం పాఠశాలకు వెళ్లేందుకు ఆటోలో ప్రయాణిస్తుండగా, రెడ్ రోజ్ ఫంక్షన్ హాల్ సమీపంలో ఎదురుగా వచ్చిన బైక్ కారణంగా ఆటో బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఆటో డ్రైవర్ పిచ్చకుంట్ల పాండు తీవ్రంగా గాయపడగా, కొంతమంది విద్యార్థులకు తీవ్ర గాయాలు అయ్యాయి. గాయపడిన విద్యార్థులను వెంటనే ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రికి తరలించారు. ఈ విషయం తెలిసిన వెంటనే బీసీ సేన నాయకులు ఆసుపత్రికి చేరుకుని, గాయపడిన విద్యార్థులను పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి, వారికి మెరుగైన చికిత్స అందించాలని సూచించారు. ప్రస్తుతం విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉంది. ఈ ఘటనపై బీసీ సేన రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ప్రశాంత్ ముదిరాజ్ మాట్లాడుతూ, "ఒకే ఆటోలో 15 మంది ఎట్లా కూర్చుంటారు? అసలు ఆర్టీఓ మరియు విద్యా అధికారులు ఏమి చేస్తున్నారు?" అని ప్రశ్నించారు."ఈ ఘటనను దృష్టిలో ఉంచుకుని, భవిష్యత్తులో ఇటువంటి ప్రమాదాలు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై సంబంధిత అధికారులతో చర్చించనున్నాము. విద్యార్థుల భద్రత మా ప్రాధాన్యత," అని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సేన అసెంబ్లీ అధ్యక్షులు కత్తి చంద్రశేఖరప్ప, అసెంబ్లీ బీసీ సేన ప్రధాన కార్యదర్శి భూషం నరేష్, అసెంబ్లీ బీసీ సేన ట్రెజరర్ చందులాల్, షాద్ నగర్ టౌన్ అధ్యక్షులు తంగిడిపల్లి శంకర్, టౌన్ బీసీ సేన ప్రధాన కార్యదర్శి రవి మల్కాపూర్ తదితర నాయకులు పాల్గొన్నారు.



# సన్మాన సభలో పాల్గొన్న గోపాల్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు..హైదరాబాదులోని మహాత్మ గాంధీ బస్ స్టేషన్ ఆర్టిసి ఇన్స్పెక్టర్ గొంది శేసిరెడ్డి పదవి విరమణ పొందిన సన్మాన కార్యక్రమానికి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి హాజరై ఆశీర్వదించారు సందర్భంగా గోపాల్ రెడ్డి మాట్లాడుతూ విది నిర్వహణలో అంకితభావం పనిచేసినప్పుడే తగిన గుర్తింపు లభిస్తుంది అన్నారు సన్మాన గ్రహీతకు పూలమాల శాలవాలతో సత్కరించారు ఈ కార్యక్రమంలో పాశం వారి గూడెం మాజీ సర్పంచ్ పాశం అలివేలమ్మ గోపాల్ రెడ్డి మాజీ డిఎస్పి రవీందర్ రెడ్డి రమాదేవి తదితరులు పాల్గొన్నారు

# గురుదేవ్ విద్యాలయం లో సైన్స్ డే




ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం సైన్స్ డే సందర్భంగా గురుదేవ్ విద్యాలయం లో స్పేస్ అండ్ బియాండ్ మొబైల్ ప్లానిటోరియం హైదారాబాద్ వారిచే ప్రదర్శనా కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు హెచ్.జి.వి. ప్రసాద్ మాట్లాడుతూ పల్లెటూర్లలో చదువుకునే విద్యార్థినీ విద్యార్థులు సిటీ కి వెళ్లి నక్షత్రశాలను చూడడం కష్టసాధ్యం కనుక వారికి ఈ సదవకాశాన్ని కల్పించాలనే దృఢ నిశ్చయంతో మన గురుదేవ్విద్యాలయం ఈ ఏర్పాటు చేసింది అని తెలిపారు.ఈ కార్యక్రమం లో అకడమిక్ కో ఆర్డినేటర్స్ ఎం.వి. ఎస్. సుబ్రమణ్యం,జి.శ్రీనివాస్ ఉపాధ్యాయ బృందం,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ధర్మసాగర్ ఎంపీడీవో ఆఫీసును సందర్శించిన ఎం విద్యాలత



ప్రజా గొంతుక న్యూస్/ స్టేషన్ ఘనపూర్/ నియోజకవర్గ ప్రతినిధి ప్రసాద్:ముఖ్య కార్యానిర్వహణా అధికారి,హనుమకొండ జిల్లా ఎం.విద్యాలత ధర్మసాగర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయమును సందర్శించి కార్యాలయము వివిధ రికార్డులను పర్యవేక్షించి, సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. తదుపరి కార్యాలయంలో నిర్మాణములో ఉన్న నమూనా ఇందిరమ్మ ఇంటిని పరిశీలించారు.తదనంతరం ధర్మసాగర్ లోని నర్సరీని పరిశీలించారు మరియు తాగునీటి వసతుల పరిశీలనలో భాగంగా ధర్మసాగర్ లోని ఓ.హెచ్.ఎస్.ఆర్. ని అలాగే నర్సింగరావుపల్లి నర్సరీని ఓ.హెచ్.ఎస్.ఆర్.ని మరియు గ్రామపంచాయతీ నందు నిర్వహింప బడుచున్న తాగునీటి వసతికి సంబందించిన 8 రిజిస్టర్లను తనిఖీ చేసినారు. ఇట్టి కార్యక్రమంలోఎంపీడీఓ కె.అనిల్ కుమార్, చందునాయక్, ఆర్.డబ్ల్యూ.యస్, డి.ఈ.ఈ ఆఫజల్,ఎం.పి.ఓ మరియు సంబంధిత గ్రామ కార్యాదర్శులు తదితరులు పాల్గొన్నారు

# రాహుల్ లో ఘనంగా జాతీయ విజ్ఞాన దినోత్సవం.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల కేంద్రం లోని రాహుల్ విద్యాలయంలో జాతీయ విజ్ఞాన దినోత్సవం సందర్భంగా ప్రధానాచార్యులు వర్మ రాజు అధ్యక్షతన విజ్ఞాన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సైన్స్ ఉపాధ్యాయులు సైన్స్ విశిష్టతను,జాతీయ విజ్ఞాన దినోత్సవం ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేసారు.అలాగే విజ్ఞాన శాస్త్రవేత్తలు అయిన న్యూటన్,సివి.రామన్, లూయి పాశ్చర్, ఐన్ స్టీన్,జగదీశ్ చంద్రబోస్ తదితర వేషాధారణ లో ఉన్న శాస్త్రవేత్తల గురించి ఉపాధ్యాయులు విద్యార్థులకు తెలియజేసారు.అనంతరం విద్యార్థులు వారు చేసిన ప్రాజెక్ట్ ఒక్కొక్కటి గా వివరించారు.చివరిగా సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థులు అలరించారు.విద్యార్థులు వారిలో ప్రతిభ ను కనబరిచి ప్రాజెక్టులు చేయడంతో విద్యార్థులను,వారికి సహకరిస్తు, ప్రోత్సహం అందిస్తున్న సైన్స్ ఉపాధ్యాయులను పాఠశాల చైర్మన్ డాక్టర్ డి.ఎన్ కుమార్,డాక్టర్ ప్రతిభ, ఈడి టీవీపీసీ శాస్త్రీ, ప్రిన్సిపాల్ వర్మ రాజు, తల్లిదండ్రులు అభినందించారు..ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎంవీల్ నరసింహ రావు,సైన్స్ ఉపాధ్యాయులు షేక్ ఉస్మాన్, అద్దంకి బోస్ బాబు,బిట్రగుంట క్రాంతి కుమార్,ఎమ్ సునీత,ఆవుల జ్యోతి,గడ్డం శ్రీకాంత్ఉపాధ్యాయ బృందం,విద్యార్థుల తల్లితండ్రులు తదితరులుపాల్గొన్నారు



# నాగారం శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ ఫిబ్రవరి 28, నాగారం ప్రతినిధి.

మేడ్చల్ జిల్లా, నాగారం శ్రీ చైతన్య పాఠశాలలో కనివిని ఎరుగని రీతిలో పివిఆర్ రామన్ జయంతి రోజున జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో ఊహకిఅందని రీతిలో పిల్లలు వారి ప్రతిభ పాటవాళ్లను ప్రదర్శించారు, ముఖ్యముగా రాబోయే తరాలు అంతరిక్షంలో ఉండవలసి వస్తే ఎలా అనేవి మనకు కళ్ళకు కట్టినట్టుగా ఎన్నో ప్రదర్శనాల ద్వారా వారిలో ఉన్న నైపుణ్యం వెలికి తీసేవిధంగా ఉన్నాయి అంటూ నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్ర రెడ్డి, వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్ సంభ్రమాశ్చర్యాలకు లోనయ్యారు. శ్రీ చైతన్య సంస్థల చైర్మన్ ఎం శ్రీధర్, డైరెక్టర్ ఎం శ్రీవిద్య, ఏజీఎం సయ్యద్ ఖాసిం ఆలీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. కో ఆర్డినేటర్ రమేష్, ప్రిన్సిపాల్ సుమలత, డిన్ సార్ హేమంత్ స్వయంగా తిలకించి పిల్లలను అభినందించి ఈ వైజ్ఞానిక ప్రదర్శన ద్వారా పిల్లలు ఎన్నో విషయాలు తెలుసుకున్నారు అని వారి సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు బృందం, తదితరులు పాల్గొన్నారు.



# సిద్దార్థ హై స్కూల్ నందు ఘనంగా సైన్స్ డే వేడుకలు

సైన్స్ ఎగ్జిబిషన్ తో పాటుగా ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించిన స్కూల్ యాజమాన్యం
ప్రజా గొంతుక న్యూస్, (ఫిబ్రవరి 28) సూర్యాపేట:

జిల్లా కేంద్రంలోని సిద్దార్థ స్కూల్ నందు జాతీయ సైన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సైన్స్ ఎగ్జిబిషన్ లో అనేక అంశాలను ప్రదర్శించారు. సైన్స్, ఇంజనీరింగ్, పర్యావరణం, వ్యవసాయ రంగానికి సంబంధించిన ప్రదర్శనలు ఆకట్టుకునే విధంగా వున్నాయి. ఈ సందర్భంగా స్కూల్ నందు ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ మరియు హెడ్ మాస్టర్ మద్రు హనుమంత రావు మాట్లాడుతూ సైన్స్ ఎగ్జిబిషన్ లు విద్యార్థులలో దాగివున్న ప్రతిభ, సృజనాత్మకత ను వెలికి తీయడానికి దోహదపడతాయని అన్నారు. తమ పాఠశాలలో 3 వ తరగతి నుండి 10 వ తరగతి వరకు చదువుతున్న విద్యార్దులు సైన్స్ ఎగ్జిబిషన్ నందు అనేక వైజ్ఞానిక, సాంకేతిక అంశాలను సందేశాత్మక అంశాలను ప్రదర్శనలో వుంచారని, పలువురు తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల నాయకులు విచ్చేసి విద్యార్థుల ప్రతిభను మెచ్చుకున్నారని అన్నారు. పాఠశాలలో నిర్వహించిన ఫుడ్ ఫెస్టివల్ నందు దాదాపుగా 100 రకాల వెజ్ టేరియన్ ఫుడ్ ఐటమ్స్ లను విద్యార్థులు తమ ఇంటి వద్ద తయారు చేసి తీసుకుని వచ్చారని, అవి ఎంతో రుచికరంగా వున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.




# 17.50 లక్షల రూపాయలతో నిర్మించిన సిసి రోడ్లు ప్రారంభించిన మాజీ కార్పొరేటర్ దాన గళ్ళ అనిత యాదగిరి

మేడ్చల్, మేడిపల్లి మండలం 28 ఫిబ్రవరి 2025 ప్రజా గొంతుక ప్రతినిధి

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 13 డివిజన్లో రాజీవ్ నగర్ కాలనీ నందు 17 లక్షల 50 వేల తో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు దాన గళ్ళ యాదగిరి మాట్లాడుతూ పదవుల తోటి సంబంధం లేకుండా మీకు ఎప్పుడు కష్టం వచ్చినా మీకు అందుబాటులో ఉంటూ కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానన్నారు ఈ సందర్భంగా ఇంకా కాలనీ వాళ్ళందరూ కలిసికట్టుగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా 13 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపు రాములు ఆధ్వర్యంలో మాజీ కార్పొరేటర్ ధన గళ్ళ అనిత యాదగిరి సాలులతో సన్మానించడం జరిగింది. ఇంకా ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు రమేష్ ,నానాజీ వేణు, కిషోర్ గౌడ్, సందీప్ యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు



# మతసామరస్యాన్ని చాటుకుంటున్న ముస్లిం సోదరులు..

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి )షేక్ షాకీర్: నాగార్జున సాగర్ నియోజక వర్గం:ఫిబ్రవరి:28



భారతదేశం భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక అన్న నానుడిని నిజం చేస్తూ ముస్లిం సోదరులు మతసామరశ్యానికి ప్రతీకగా నిలిచారు .నంది కొంద మున్సిపాలిటీ పరిధిలోని స్థానికంగా నివాసం ఉంటున్న జబ్బర్ కుటుంబ సభ్యులు శుక్రవారం స్థానిక ఏరియా కమలా నెహ్రు ఆసుపత్రి ప్రక్కన జమ్.... జమ్ చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఎండలు మండిపోతూ ఉండటంతోఎండల్లో తిరిగి దాహంతో ఇబ్బంది పడుతున్న ప్రజలకు, ఆసుపత్రికి వచ్చే రోగులకి ఈ చలివేంద్రం దాహార్తిని తీరుస్తుంది జమ్ జమ్ చలి వేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీరుస్తున్నవీరికి స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారుగతంలో రంజాన్ మాసం సందర్భంగా ప్రతిరోజు మజ్జిగను అందివ్వటం జరిగిందని స్థానికులు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని గత 10సంవత్సరాలుగా నిత్యం వేసవి కాలంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి సేవలందిస్తున్నామని,నందికొండ ప్రజలకే కాకుండా ఆసుపత్రికి వచ్చే రోగులకు మజ్జిగ,మంచి నీటిని అందిస్తున్నామని అన్నారు. ఎండల నుంచి ఉపశమనం పొందడానికి చలివేంద్రాలు ఎంతో ఉపయోగపడుతున్నాయని అన్నారు.

# మార్చి 1 నుండి 9 వరకు లోకదళత్

లోకదళత్ సద్వినియోగం చేసుకోవాలి ఎస్సై కిన్నెర రాజశేఖర్
ప్రజా గొంతుక ఫిబ్రవరి 28 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధి




ములకలపల్లి మండల స్థానిక ఎస్సై కిన్నే రా రాజశేఖర్ లోకదలత్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.మార్చి 1 వ తేది నుండి 9 వ తేది వరకు లోకదలత్ కార్యక్రమం నిర్వహిస్తారని తెలిపారు. అనేక రకాల కొత్త,పాత కేసులను పరిష్కరించుకొనేందుకు ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.ఏజెన్సీ గ్రామీణ ప్రాంతాల ప్రజలు వివిధ ఘర్షణల్లో కేసులు నమోదు చేసుకున్నవి,ఇంతవరకు పరిష్కారం కాని ఇతర కేసులను సైతం రాజీ చేసుకునేందుకు ఇదో మంచి అవకాశమన్నారు. ఎవరూ ప్రతీకారాలకు పోకుండా సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోవాలని సూచించారు.స్నేహభావంతో మెలగడానికి ఈ అదాలత్ ఎంతో దోహదపడుతుందన్నారు.ఈ లోకదాలత్ లో రాజీ చేసుకుని,కేసును పూర్తిగా క్లోజ్ చేసుకునే అవకాశం ఉందని స్పష్టం చేశారు.దీనికోసం ఫిర్యాదు దారుడు,నేరస్తుడు ఇద్దరూ తమ యొక్క ఆధార్ కార్డులని తీసుకుని పోలీసు స్టేషన్కి రావాల్సిందిగా కోరారు.

# కోరుట్ల లో కత్తులతో దాడి కలకలం.. ఇద్దరికి గాయాలు..

ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల



జగిత్యాల జిల్లాలో కత్తులతో దాడి ఘటన కలకలం రేపుతోంది. కోరుట్ల పట్టణంలోని కొత్త బస్టాండ్ వద్ద శుక్రవారం తన దుకాణానికి ఎదురుగా మరో వ్యక్తి తోపుడు బండి అడ్డు పెట్టి వ్యాపారం చేస్తున్నాడని యజమాని ప్రశ్నించాడు. దీంతో వాదన పెరిగి గొడవకు దారితీయడంతో ఇరువురు కత్తులతో దాడి చేసుకున్నారు. అక్కడే ఉన్న స్థానికులు భయంతో పరుగులు తీశారు. దాడి చేసుకున్న ఇద్దరికీ స్వల్ప గాయాలు కాగా ఆసుపత్రికి తరలించినట్లు స్థానికులు తెలిపారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు విచారణ జరిపి చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు

# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణితశాస్త్ర దినోత్సవం

శేరిలింగంపల్లి ప్రతినిది, ఫిబ్రవరి 28 (ప్రజాగొంతుక):




జాతీయ గణితశాస్త్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని గచ్చిబౌలి డివిజన్ పరిధిలో గల జవహర్ నవోదయ విద్యాలయంలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జవహర్ నవోదయ విద్యాలయం విద్యార్థిని విద్యార్థులు అందరూ అనేక రకాల విజ్ఞాన శాస్త్రానికి సంబంధించిన చిత్రపటాలు వివిధ రకాల ప్రాజెక్టులు ప్రాజెక్ట్ నమూనాలు తయారు చేసి పాఠశాలలో ప్రదర్శించారు.ముందుగా సివి రామన్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆచార్య వెంకటయ్య (భౌతికశాస్త్రం, హైదరాబాదు కేంద్రీయ విశ్వవిద్యాలయం) హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీనివాస రామానుజం జీవితం, సాధించిన విజయాలు, ఎదుర్కొన్న సవాళ్లపై విద్యార్థులకు అవగాహన కల్పించి వారిలో స్పూర్తిని నింపడంతో పాటు, వారికి గణితం పట్ల ఆసక్తిని కలిగించడానికి ఈ విధమైన కార్యక్రమాలు ఉపయోగపడతాయన్నారు.ఆయన జీవించింది కేవలం 32 సంవత్సరాలు మాత్రమే. ఆయన గణితశాస్త్రంలో సాధించిన ప్రగతిని గుర్తించి ఆయన గౌరవార్థం కేంద్ర ప్రభుత్వం ఒక తపాలా బిళ్ళను విడుదల చేయడంతోపాటు ఆయన జన్మదినమైన డిసెంబరు 22ను జాతీయ గణితశాస్త్ర దినోత్సవంగా 2012 నుండి ప్రకటించి అమలు చేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ %వీ. ా%. మిత్రి గారు, అధ్యాపకులు శ్రీనివాసరావు , బి రామచంద్రు , ఎం చౌదరి , ఎం ఆదినారాయణ రెడ్డి , ప్రసన్న కుమార్ %జూు=×% గచ్చిబౌలి సభ్యులు విద్యార్థినీ, విద్యార్థులు మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు అమ్మయ్య చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ శ్రీమతి మీనాక్షి నటరాజ్ కలిసిన మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్

మేడ్చల్ నియోజకవర్గం,మేడిపల్లి మండలం 28 ఫిబ్రవరి 2025 (ప్రజా గొంతుక ప్రతినిధి) ఈరోజు ఉదయం (శుక్రవారం)





టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన, హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి మంత్రులు ,ఎంపీలు, ఎమ్మెల్యేలు ,జిల్లా అధ్యక్షులు, సీనియర్ నాయకులు ఆధ్వర్యంలో జరిగిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ శ్రీమతి మీనా నటరాజన్ దిశ మార్గ నిర్దేశం చేశారు .ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీలో స్వేచ్ఛ ఎక్కువగా ఉంటుంది .ఎవరు కూడా బహిర్గతంగా మాట్లాడవద్దని అందరూ కలిసికట్టుగా పనిచేస్తూ రేపు రాబోయే స్థానిక ఎలక్షన్లో సత్తా చాటాలన్నారు. ఈ సందర్భంగాతొలిసారిగా తెలంగాణకు విచ్చేసిన శ్రీమతి మీనా నటరాజన్ ను మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్, టిపిసిసి ఉపాధ్యక్షులు, తోటకూర వజ్రేష్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది

# దేశ రక్షణ అందరి బాధ్యత:సీఎం రేవంత్‌రెడ్డి

శేరిలింగంపల్లి ప్రతినిది, ఫిబ్రవరి 28 (ప్రజాగొంతుక):



జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా గచ్చిబౌలి స్టేడియంలో విజ్ఞాన్ వైభవ్ 2కే 25 ప్రదర్శనను ప్రారంభించారు కేంద్ర రక్షణమంత్రి రాజ్ నాథ్ సింగ్, సీఎం రేవంత్ రెడ్డి. సీవీరామన్, అబ్దుల్ కలాం విగ్రహాలకు రాజ్ నాథ్, రేవంత్ రెడ్డి నివాళులర్పిం చారు.చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి , పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ , శివ సేన రెడ్డి , పాల్గొన్నారు.ఈ ప్రదర్శనలో %ఒ=ఋా%, ఎరోనాటికల్ సొసైటీ ఆఫ్ ఇండియా, కలాం ఇనిస్టిట్యూట్ ఆఫ్ యూత్ ఎక్సెలెన్స్ సంయుక్తంగా రక్షణ రంగ ఉత్పత్తుల ప్రదర్శన ఏర్పాటు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..ఇలాంటి వైజ్ఞానిక ఎగ్జిబిషన్ల ఏర్పాటుతో విద్యార్థులకు రక్షణ వ్యవస్థపై మరింత అవగాహన వస్తుందన్నారు.తెలంగాణ రాష్ట్రం.. ప్రత్యేకించి హైదరాబాద్ నగరం కొన్ని దశాబ్దాలుగా దేశ రక్షణలో అత్యంత కీలక పాత్ర పోషిస్తోంది. హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న బీడీఎల్, డీఆర్‌డీఓ, మిథాని, హెచ్ఏఎల్ వంటి సంస్థలు దేశ రక్షణ కోసం రాకెట్లు, మిస్సైల్స్ తదితర ఉత్పత్తులను తయారు చేస్తున్నాయి.దేశ రక్షణ రంగానికి హైదరాబాద్‌తో పాటు బెంగళూరు ముఖ్య కేంద్రాలుగా ఉన్నాయి. ఈ రెండు నగరాల మధ్య "హైదరాబాద్-బెంగళూరు డిఫెన్స్ ఇండస్ట్రియల్ కారిడార్"ను ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని గతంలోనూ కోరాం.హైదరాబాద్-బెంగళూరు డిఫెన్స్ ఇండస్ట్రియల్ కారిడార్" ఏర్పాటు ద్వారా రక్షణ రంగంలో భారీగా పెట్టుబడులు వస్తాయి. స్కైరూట్ లాంటి స్టార్టప్, ప్రైవేటు సంస్థలు ఇప్పటికే రాకెట్లను తయారు చేస్తున్నాయి. కారిడార్ ప్రకటన రక్షణ రంగానికి మరింత ఊతం ఇచ్చినట్టు అవుతుందన్నారు..

# కేజీబీవీలో ఘనంగా జాతీయ విజ్ఞాన దినోత్సవం.

ప్రత్యేక అధికారి దేవికిషన్ కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):






వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలోని కేజీబీవీ విద్యాలయంలో జాతీయ విజ్ఞాన దినోత్సవం సందర్భంగా ప్రత్యేక అధికారి దేవికిషన్ అధ్యక్షతన విజ్ఞాన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సైన్స్ ఉపాధ్యాయులు సైన్స్ విశిష్టతను,జాతీయ విజ్ఞాన దినోత్సవం ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేసారు.అలాగే విజ్ఞాన శాస్త్రవేత్తలు అయిన న్యూటన్,సివి.రామన్, లూయి పాశ్చర్, ఐన్ స్టీన్,జగదీశ్ చంద్రబోస్ తదితర వేషాధారణ లో ఉన్న శాస్త్రవేత్తల గురించి ఉపాధ్యాయులు విద్యార్థులకు తెలియజేసారు.అనంతరం విద్యార్థులు వారు చేసిన ప్రాజెక్ట్ ఒక్కొక్కటిగా వివరించారు.చివరిగా సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థులు అలరించారు.విద్యార్థులు వారిలో ప్రతిభను కనబరిచి ప్రాజెక్టులు చేయడంతో విద్యార్థులను,వారికి సహకరిస్తు,ప్రోత్సహం అందిస్తున్న సైన్స్ ఉపాధ్యాయులను పాఠశాల ప్రత్యేక అధికారి దేవికిషన్ అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులుపాల్గొన్నారు.

# ఎల్‌ఆర్‌ఎస్ ఫీజుపై 25 శాతం రాయితీ....మార్చి 31 వరకు అవకాశం

**శేరిలింగంపల్లి ప్రతినిది, ఫిబ్రవరి 28 (ప్రజాగొంతుక):**




ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులకు ఫీజు చెల్లింపులో 25 శాతం రాయితీని ప్రకటించారు. 2020 స్కీంలో భాగంగా ఎల్ఆర్ఎస్కు దరఖాస్తు చేసుకున్న వారికి ఈ రాయితీ వర్తిస్తుంది. ఈ మేరకు శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో బల్దియా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జోనల్ కమీషనర్ ఉపేందర్‌రెడ్డి హెల్ప్? డెస్క్?ను శుక్రవారం ఏర్పాటు చేసారు. ఈ డెస్క్ లో బల్దియా అదనపు సీసీపీ గంగాధర్, జోనల్ సీపీ శ్యాంకుమార్, ఏసీపీ సాయిబాబలు అందుబాటులో ఉండి అక్కడికి వచ్చిన దరఖాస్తుదారుల అనుమానాలను నివృత్తి చేసారు. ఈ సందర్భంగా జోనల్ కమీషనర్ ఉపేందర్‌రెడ్డి మాట్లాడుతూ అనధికారిక ప్లాట్లను క్రమబద్దీకరించుకునేందుకు 2020లో రూ . వెయ్యి రుసుము చెల్లించిన దరఖాస్తుదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చునన్నారు. ఇందుకు గాను పూర్తి ఫీజును మార్చి 31 లోగా చెల్లిస్తే....25 శాతం రాయితీ లభిస్తుందన్నారు. దరఖాస్తు దారుల సౌలభ్యం కోసం వారికి తగు సేవలను అందించేందుకు జోనల్ కార్యాలయంలో ఎల్ఆర్ఎస్ హెల్ప్? డెస్క్?ను ఏర్పాటు చేసినట్లు జోనల్ కమీషనర్ ఉపేందర్‌రెడ్డి తెలిపారు. ప్రతి నిత్యం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సిబ్బంది హెల్ప్? డెస్క్?లో అందుబాటులో ఉండి సేవలను అందిస్తారన్నారు. నిర్ధరితకాలంలో స్థలాల క్రమబద్దీకరణకు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులు ఈ సదావకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఆ సమయంలో దరఖాస్తు చేసుకున్న వారికి దరఖాస్తులో పొందుపరిచిన సెల్ నంబర్లకు తదుపరి ఫీజు చెల్లింపు సమాచారం చేరిందన్నారు. దరఖాస్తు పురోగతి, ఫీజు చెల్లింపు సమాచారం, డాక్యుమెంట్ల పరిశీలన సహా ఇతర అంశాలపై ఎటువంటి సందేహాలున్నా జోనల్ కార్యాలయంలోని హెల్ప్? డెస్క్? ద్వారా నివృత్తి చేసుకోవచ్చునని జడ్‌సీ ఉపేందర్‌రెడ్డి పేర్కొన్నారు. వివరాలకు హెల్ప్? డెస్క్? నంబరు 9391869141 లో సంప్రదించాలని ఆయన సూచించారు. హెల్ప్? డెస్క్?లో కొత్తగా ఎటువంటి దరఖాస్తులు స్వీకరించబడవని ప్రజలు ఈ విషయాన్ని గుర్తించాలని కోరారు. దరఖాస్తుదారులలో అవగాహన నిమిత్తం పలు ప్రాంతాలలో బ్యానర్లను సైతం ఏర్పాటు చేసామన్నారు.

# కుల వివక్ష చూపిస్తే కఠిన చర్యలు

ప్రజా గొంతుక ఎలిగేడు




ఎలిగేడు మండలం ర్యాకల్ దేవుపల్లి గ్రామంలో శుక్రవారం పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు ఈ సందర్భంగా అధికారులు గ్రామంలో పర్యటించి ఎవరైనా కులవివక్ష చూపిస్తే చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అందరూ కలిసిమెలిసి ఉండే గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎస్సీ వెల్ఫేర్ అధికారి అంజయ్య మండల విద్యాధికారి నరేంద్ర చారి జయలక్ష్మి ఆర్ ఐ , బాబు, గ్రామపంచాయతీ, అంగన్వాడి టీచర్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఇందుర్తి లో ఘనంగా టైలర్స్ డే...

ప్రజా గొంతుక ప్రతినిధి ఓదెల:





ఓదెల మండలంలోని ఇందుర్తి గ్రామంలో టైలర్స్ డే వేడుకలు నిర్వహించారు. గ్రామంలో బండి రాజమల్లు, బండి వైకుంఠం దాదాపుగా 55 నుండి 60 ఏళ్ల గా టైలరింగ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా వారిని కండెం వేణు, మారం రవీందర్ రెడ్డి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేస్తున్నారు. మారుతున్న కాలం తోటి టైలరింగ్ పూర్తిగా తగ్గిపోతుందని అన్నారు.

# దుర్గమ్మను దర్శించుకున్న మెదక్ మాజీ ఎమ్మెల్యే యం. పద్మదేవేందర్ రెడ్డి

ప్రజాగొంతుక (పాపన్నపేట ఫిబ్రవరి 28)





మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే ఎం పద్మ దేవేందర్ రెడ్డి శుక్రవారం సాయంత్రం ఏడుపాయల జాతర పురస్కరించుకొని వనదుర్గామాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సందర్భంగా మాట్లాడుతూ వనదుర్గామాత ఆశీస్సులతో మెదక్ జిల్లా ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ఆలయా అర్చకులు ఘనంగా సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం జాతరలో ప్రతి ఏటా మాదిరిగా గాజులు కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏడుపాయల దేవస్థానం మాజీ చైర్మన్ లు బాల గౌడ్, విష్ణువర్ధన్ రెడ్డి, పాపన్నపేట పార్టీ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకట్రెడ్డి,మాజీ ధర్మకర్తలు మనోహర్ దుర్గయ్య కిష్టయ్య, తాజా మాజీ సర్పంచ్ లు జగన్,గురుమూర్తి గౌడ్, లింగారెడ్డి, శ్రీనాథ్ రావు,బద్రి మల్లేశం,నవీన్ గౌడ్ నాయకులు వెంకటేశం, సాయిరెడ్డి,బాబా గౌడ్, సాయిరెడ్డి,కిష్టయ్య,కిష్టాగౌడ్, శంకర్ సెట్, శ్రీనివాస్,మల్లేష్, సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడికి సన్మానం

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం



జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశానుసారం బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీ నియామకం కాగా తమ్మడపల్లి గ్రామం నుండికాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మట్టి బాలరాజ్ ,సిద్దేశ్వర దేవస్థాన డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి లను తమ్మడపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు దాసరిశ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో మండలకాంగ్రెస్పార్టీఅధ్యక్షుడునూకలబాల్రెడ్డిపాల్గొనిశాలువలతోసన్మానించి ,శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మూల రాజిరెడ్డి,పిల్లి సువర్ణ ,చందు,లింగారెడ్డి,మధ్కర్ రెడ్డి,విజయ్,నర్సయ్య,గణేష్,సిద్దయ్య,బుచ్చిరెడ్డి కిష్టయ్య, భాస్కర్, యాదగిరి,యాదయ్య పరమేష్, మానుపాటి రమేష్, లక్షమ న్,మేకల రమేష్, నాగరాజు,శ్రీధర్ రెడ్డి,క్రాంతి,రామచంద్రంతదితరులుపాల్గొన్నారు

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో సైన్స్ ల్యాబ్ ప్రారంభం

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు 40,000 ల విలవ గలిగిన సైన్స్ మెటీరియల్ ను 1984-85 ఎస్ ఎస్ సి బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థి సి ఎం హరిచరణ్ రాజు విరాళము గా ఇవ్వటం జరిగింది. కావున జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా పాఠశాలలో సైన్స్ ల్యాబ్ ను ప్రారంభించారు. ఈ ప్రాంభము లో భాగంగా హరిచరణ్ రాజు సోదరి శరత్కాల రిబ్బన్ కట్ చేసి ప్రాంభించారు. ఈ కార్యక్రమానికి పాటశాల ప్రధానోపాధ్యాయులు బి వెంకటరెడ్డి గారు సభాధ్యక్షత వహించగా, మండల విద్యాధికారి ఇర్రి వెంకటరెడ్డి మండల విద్యాధికారి ముఖ్య అతిథిగా వ్యవరించారు. అలాగే ప్రధాన వక్త గా ఆసనాల శ్రీనివాస్ గారు ప్రిన్సిపాల్, జూనియర్ కాలేజీ, ధర్మసాగర్ పిల్లలకు సైన్స్ ప్రాముఖ్యత అంశము గురించి వివరించారు. ఈ సందర్భంగా పాటశాల ప్రధానోపయాయులు మాట్లాడుతూ హరిచరణ్ రాజు సేవలు పాఠశాల పిల్లలకు ఎంతో ఉపయోగపడుతాయని, ఈ ప్రయోగశాల వల్ల పిల్లలకు సైన్స్ పట్ల ఆసక్తి పెరగటమే కాకుండా శాస్త్రీయ పరిజ్ఞానము పెంపొందుతుందని తెలిపారు, అలాగే పాఠశాల అభివృద్ధికి పాటుపడిన హరిచరణ్ ని అభినందించారు. మండల విద్యాధికారి వెంకటరెడ్డి మాట్లాడుతూ, పాఠశాలలో సైన్స్ ల్యాబ్ కు కావలిసిన సైన్స్ పరికరాలను అందించడము వారి సేవా దృక్పథానికి నిదర్శనము అని, ఈ సైన్స్ ల్యాబ్ ను ఉపాధ్యాయులు విద్యా బోధనలో ఉపయోగించి నప్పుడే విద్యార్థులలో సృజనాత్మకత పెంపొందుతుందని, వారిలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడం జరుగుతుందని తెలిపారు, ఈ గతములో కూడా 1984-85 ఎస్ ఎస్ సి బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు విరాళాలు ఇచ్చి పాఠశాల అభివృద్ధికి పాటుపడ్డారని, ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పృధ్వీరాజు, బాలరాజు, నర్సింహారెడ్డి, మల్లారెడ్డి, లక్ష్మీనర్సమ్మ, విజయ లక్ష్మి, పాల్గొన్నారు, ఈ సైన్స్ ల్యాబ్ ఏర్పాటు చేయడములో ముఖ్య పాత్ర పోషించిన సైన్స్ టీచర్ యాదగిరి ని ప్రత్యేకంగా అభినందించారు. అలాగే సహకరించిన సైన్స్ ఉపాధ్యాయులు నిర్మల, జీవకుమారి, బాలరాజును, ప్రధానపోద్యాయులు అభినందించారు.

# చెరువు, కుంటలు నింపుతాం...

## బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలందేవాదుల నీటితో తపస్పల్లి రిజర్వాయర్ లోకి వెంటనే నీటిని విడుదల చేసి కొమరవెల్లి ,చేర్యాల, బచ్చన్నపేట ప్రాంతానికి నీటిని అందించాలని జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి డి ఈ, ఈ ఈ కి ఫోన్ ద్వారా మాట్లాడడంతో రెండు రోజుల నుండి తపస్పల్లి రిజర్వాయర్ లోకి నీళ్లను విడుదల చేశారని బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తపస్ పల్లి రిజర్వాయర్ లోకి నీటిని విడుదల చేసి అన్ని చెరువులు నింపాలని జనగామ



ప్రాంత అభివృద్ధి ప్రదాత కొమ్మూరి ప్రతాపరెడ్డి ఇరిగేషన్ డి ఈ తో మాట్లాడడంతో రెండు రోజుల నుండి పంపింగ్ ద్వారా నీళ్లు విడుదల చేయడం జరిగిందని, అన్ని చెరువులు నింపడం జరుగుతుందని తెలియజేశారు. ఈ ప్రాంతం అభివృద్ధి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి తోనే సాధ్యమని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా సందీప్, నీల రమేష్, శ్రీనివాస్ రెడ్డి, కర్రె నరేష్ పలువురు నాయకులు పాల్గొన్నారు.



# ప్రజాసేవకుడు పోతుల రామన్న

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంజనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం, పోచన్నపేట గ్రామంలో మరో కుటుంబానికి సామాజికవేత్త కాంగ్రెస్ పార్టీ నాయకుడు పోతుల రాములు యాదవ్ అండగా నిలిచారు.పోచన్నపేట గ్రామంలో ఇటీవల మృతి చెందిన బోడ మల్లయ్య కుటుంబాని పరామర్శించి, నేనున్నానని మనోధైర్యాన్ని నింపి, వారికి సహాయంగా 5000 రూపాయలను పోతుల రాములు యాదవ్ అందించారు. అడగకుండానే ఇంటికి వచ్చి ఆర్థిక సహాయం అందించిన వారికి రుణపడి ఉంటామని తెలియజేశారు. ఈ సందర్భంగా కోక్కలకొండ బాబు, బుడిగ రామచంద్రం, వస్పరి నరసింహులు, తుప్పతి నరసింహులు, తుప్పతి బాలయ్య ,బండ సంపత్, బోడ సిద్ధులు, పరిధ రమేష్, తదితరులు పాల్గొన్నారు.